ప్రజాశక్తి

బుధవారం 6 సెప్టెంబర్ 2023 8 పేజీలు

గుంటూరు పల్నాడు

ప్రజాశక్తి ఆధ్వర్యంలో గుంటూరులో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావుతో సత్కారం పొందిన గుంటూరు, పల్నాడు జిల్లాల ఉపాధ్యాయులు

గుంటూరులో విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సత్కారం పొందిన ఉపాధ్యాయులతో కలెక్టర్, ప్రజాప్రతినిధులు, ఇతర అధికారులు



నరసరావుపేటలో విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సత్కారం పొందిన ఉపాధ్యాయులతో కలెక్టర్, ప్రజాప్రతినిధులు, ఇతర అధికారులు

గురువులపై గురుతర బాధ్యత

ఉపాధ్యాయుల దినోత్సవంలో వక్తలు

గుంటూరు, పల్నాడు జిల్లాల్లో ఘనంగా వేడుకలు - పలువురు ఉపాధ్యాయులకు సత్కారం

పూర్తి వార్తలు లోపలి పేజీల్లో

మిర్చి వైపు పల్నాడు రైతు మొగ్గు

వర్షాలతో ఆరుతడి పంటలకు చిగురిస్తున్న ఆశలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు, పల్నాడు జిల్లాలో గతనెలలో నెలకొన్న వర్షాభావం ఉక్కిరిబిక్కిరి అవుతున్న రైతులకు గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలు ఊరట నిస్తున్నాయి. బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడిందని, ఈనెల 8వ తేదీ వరకు వర్షాలు కురిసే అవకాశం ఉందన్న వాతావరణ శాఖ సమాచారంతో రైతుల్లో ఖరీఫ్‌పై మళ్లీ ఆశలు చిగురిస్తున్నాయి. ప్రధానంగా వరికి అవకాశం లేకున్నా కనీసం మెట్ట పంటలకు అయినా మేలు జరుగుతుందని రైతులు ఆశిస్తున్నారు. గత నాలుగు రోజుల్లో గుంటూరు జిల్లాలోని చేబ్రోలు, పొన్నూరు, వట్టిచెరకూరు, పత్తిపాడు, తుళ్లూరు, తాడికొండ మండలాల్లో భారీ వర్షం నమోదు అయింది. మిగతా మండలాల్లో ఒక మోస్తరుగా వర్షం కురిసింది. జిల్లాలో సెప్టెంబరులో 145.2 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా తొలి నాలుగురోజుల కాలంలో 57.6 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదు అయింది. పల్నాడు జిల్లాలో దుర్గి, రెంటచింతల, గురజాల, దాచేపల్లి, మాచవరం, అచ్చంపేట, వినుకొండ, చిలకలూరిపేట, యడ్లపాడు మండలాల్లో భారీ వర్షాలు నమోదు అయ్యాయి. మిగతా మండలాల్లో ఒక మోస్తరు వర్షం కురిసింది. పల్నాడు జిల్లాలో ఈనెలలో 134.5 మిల్లీ మీటర్లకు గాను నాలుగురోజుల్లో 53.5 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదు అయింది. గతనెలలో మొత్తం 48.7మిల్లీ మీటర్ల వర్షపాతం మాత్రమే 2లో

ధర్నా చేస్తున్న యానిమేటర్లు

యానిమేటర్లపై టార్గెట్ల ఒత్తిడి ఆపాలి

కలెక్టరేట్ ఎదుట ధర్నా

ప్రజాశక్తి-గుంటూరు

యానిమేటర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ యానిమేటర్ల సంఘం (సిఐటియు) ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ధర్నాలో యూనియన్ గౌరవాధ్యక్షులు దండా లక్ష్మీనారాయణ, మాట్లాడుతూ ఫార్మింగ్, నాన్ ఫార్మింగ్ యూనిట్స్ టార్గెట్‌లతో యానిమేటర్లు మానసిక ఒత్తిడికి గురవుతున్నారని అన్నారు. డ్వాక్రా సంఘాల సభ్యులు ఈ టార్గెట్స్‌తో అప్పులపాలు కావాల్సి వస్తుందన్నారు. బలవంతంగా, సబ్సిడీ ఇవ్వకుండా, అధిక ధరకు కోళ్ళు, గొర్రెలు, మేకల్ని అధికారులు చెప్పిన దగ్గరే కొనుగోలు చేయాలని వేధిస్తున్నారన్నారు. విత్తనాలు ఒక్కొక్క యానిమేటర్ 60 మందికి విక్రయించాలని చెప్పటం వల్ల డ్వాక్రా మహిళలకు బలవంతంగా అంటగట్టాల్సి వస్తుందన్నారు. అలాగే యానిమేటర్లకు పెట్టిన మూడు సంవత్సరాల కాలపరిమి చట్ట 2లో

తుళ్లూరు సిఆర్‌డిఎ కార్యాలయం వద్ద ఆందోళన చేస్తున్న నెక్కల్లు గ్రామస్తులు

ఇళ్లను ఎలా తొలగిస్తారు..?

తరతరాలుగా ఉంటున్నాం.. పన్నులు కడుతున్నాం..

సిఆర్‌డిఎ కార్యాలయం వద్ద నెక్కల్లు పేదల ఆందోళన

ప్రజాశక్తి - తుళ్లూరు

ప్రభుత్వ చెరువు పోరంబోకు స్థలంలో అక్రమంగా ఇళ్లు నిర్మించుకున్నారని, వాటిని స్వచ్ఛందంగా తొలగించకుంటే మేమే తొలగిస్తామని రాజధాని ప్రాంతం, నెక్కల్లుకు చెందిన కొంతమందికి సిఆర్‌డిఎ అధికారులు నోటీసులు ఇచ్చారు. దీంతో నోటీసులు అందుకున్న వారు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. 2లో

రూ. 3.78 లక్షల పురుగు మందులు స్వాధీనం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు రూరల్ ఓబులునాయుడు పాలెం గ్రామంలో శ్రీరామ్ ఆగ్రో కెమికల్ ఇండస్ట్రీస్‌లో అనుమతులు లేకుండా నాసిరకంగా పురుగు మందులను తయారు చేసి విక్రయిస్తుండగా రూ.3.78 లక్షల విలువైన సరుకును మంగళవారం విజిలెన్సు అధికారులు స్వాధీనం చేసుకున్నారు. 4 రకాల పురుగు మందులు తయారు చేస్తున్నట్లు గుర్తించారు. క్లోరో పైరిఫాస్ గుళికలు, కార్ టాప్ హైడ్రో క్లోరైడ్, కలుపు మందులు తయారు చేస్తున్నారని అధికారులు తెలిపారు. లైసెన్సు గడువు తీరినప్పటికీ అనధికారికంగా మందులు తయారు చేస్తున్నారని గుర్తించారు. నిల్వలు స్వాధీనం చేసుకుని డీలర్ పై క్రిమినల్ కేసును నమోదు చేయవలసినదిగా స్థానిక వ్యవసాయ అధికారిని విజిలెన్స్ అధికారులు ఆదేశించినారు. తనిఖీలలో విజిలెన్స్ ఎన్ఫోర్స్ మెంట్ వ్యవసాయ అధికారి వాసంతి, సబ్ ఇన్‌స్పెక్టర్ రామచంద్రయ్య పాల్గొన్నారు.

కార్పొరేషన్‌లో రెవెన్యూ దందా

- పారిశ్రామికవేత్త వద్ద రూ.3 లక్షలు లంచం తీసుకున్న వైనం
- అయినా స్థలం పేరు మార్పునకు ససేమిరా
- రూ.9 లక్షల ప్రభుత్వ ఆదాయానికి గండి
- కమిషనర్ కనెర్ర-అధికారులకు షోకాజ్ నోటీసులు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు కార్పొరేషన్‌లో అవినీతి మూడు పువ్వులు, ఆరుకాయలుగా విరాజిల్లుతోంది. వివిధ సెక్షన్లలో పేరుకుపోయిన అవినీతిలో అధికారులు, సిబ్బంది కీలక భూమిక పోషిస్తున్నారు. రెవెన్యూ విభాగంలో ఇటీవల కాలంలో అవినీతి మరింత పెరిగింది. రిజిస్ట్రర్డ్ ఆస్తులకు పేరు మార్చాలన్నా, ఆస్తులకు పన్ను నిర్ధారించాలన్న, పలు మార్పులు చేర్పులకు ఆర్‌వోలు, ఆర్‌ఐలు భారీగా దండుకుంటున్నారు. ఇందులో పై అధికారులకు కూడా వాటాలు అందుతున్నాయన్న ఆరోపణలు వస్తున్నాయి. తాజాగా ప్రముఖ పారిశ్రామిక వేత్త తులసి రామచంద్ర ప్రభు ఆస్తికి సంబంధించి పేరు మార్పునకు పెద్ద ఎత్తున అవినీతి అక్రమాలు జరిగాయి. కార్పొరేషన్‌కు రావాల్సిన లక్షలాది రూపాయలు ఆదాయంకు నష్టం జరిగింది. ఈ వ్యవహారంలో రామచంద్ర ప్రభు నుంచి రూ.3 లక్షలు లంచం తీసుకున్నారన్న 2లో

ఇళ్లను ఎలా తొలగిస్తారు..?

(మొదటిపేజీ తరువాయి)

మంగళవారం తుళ్లూరు సిఆర్‌డిఎ కార్యాలయం వద్దకు వచ్చి ఆందోళన చేసి తమ గోడు వెళ్లబోసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వందేళ్ల నుంచి నాలుగు తరాల వాళ్ళం చెరువు స్థలంలో ఇళ్లు నిర్మించుకొని నివాసం ఉంటున్నాంమని, గేదెలు, మేకలు, గొర్రెలు పెంచుకుంటూ కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని అన్నారు. తమతోపాటు బిసి, ఎస్‌టి, ముస్లిమ్ మైనారిటీలు కూడా ఇళ్లు నిర్మించుకొని ఇక్కడే ఉంటున్నారని చెప్పారు. గ్రామ పంచాయతీకి అన్ని రకాల పన్నులు కడుతున్నామని, ఇప్పుడు ఆక్రమణలు అంటూ ఇళ్లు ఖాళీ చేయాలని నోటీసులు ఇవ్వడం ఏమిటని ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామంలోని సర్వే నెంబర్ 88 లో 23 ఎకరాల 74 సెంట్లు విస్తీర్ణంలో 60 కుటుంబాలు ఇల్లు నిర్మించుకొని జీవనం సాగిస్తున్నారు. గ్రామపంచాయతీకి ఇంటి, కుళాయి పన్నులు కడుతున్నారు. కరెంట్ బిల్లులు చెల్లిస్తున్నారు. ఇక్కడ 2018లో సిఆర్‌డిఎ నిధులతో రోడ్లు, డ్రెయినేజీ కూడా నిర్మించారు. ఇప్పుడు హఠాత్తుగా ప్రభుత్వానికి చెందిన చెరువు పోరంబోకు స్థలంలో అక్రమంగా ఇల్లు నిర్మించుకున్నారంటూ సిఆర్‌డిఎ అధికారులు నోటీసులు ఇవ్వడం విడ్డూరంగా ఉందని వారు మండిపడ్డారు. అక్రమ నిర్మాణాలను తొలగించాలని ఏడు రోజుల్లోగా సమాధానం చెప్పాలని నోటీసులో పేర్కొనడంపై ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎలాంటి ఇబ్బందీ లేదని భావించి రాజధానిలో నిర్మించిన టిడ్కో గృహాలకు కూడా దరఖాస్తు చేసుకోలేదని, ఏళ్ల తరబడి ఉంటున్న తమకు అన్యాయం చేయవద్దని వేడుకున్నారు. ఈ మేరకు సిఆర్‌డిఎ అధికారులకు వినతిపత్రం ఇచ్చారు.

కార్పొరేషన్‌లో 'రెవెన్యూ' దందా

(మొదటిపేజీ తరువాయి)

ఫిర్యాదులపై రెవెన్యూ ఏటుకూరు ప్రాంత రెవెన్యూ అధికారి కె.రవికుమార్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ కె.ఉదయ్ రంగా కుమార్‌లకు కమిషనర్ చేకూరి కీర్తి మంగళవారం షోకాజ్ నోటీసు జారీ చేశారు. ఈ వ్యవహారంపై విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని అదనపు కమిషనర్ పెద్ది రోజాను ఆమె ఆదేశించారు. ప్రాథమిక విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని ఒకటో డిప్యూటీ కమిషనర్‌ను అదనపు కమిషనర్ కోరారు. విశ్వసనీయ సమాచారం ప్రకారం గుంటూరు కార్పొరేషన్‌పరిధిలోని ఏటూకూరు గ్రామంలో పారిశ్రామిక వేత్త తులసి రామచంద్ర ప్రభుకు 2710 గజాల ఖాళీ స్థలం ఉంది. ఈ స్థలంలో చిన్న ఇల్లు ఉంది. ఇందుకు సంబంధించిన ఆస్తిని తన కుమార్డు కృష్ణచైతన్య పేరుతో మొత్తంఆస్తి విలువ రూ.5.42 కోట్లుగా నిర్ధారించి మొత్తం విలువలో 0.5శాతం పన్ను చెల్లించాలని అధికారులు సూచించిన మేరకు 2021లో ఏటుకూరు సచివాలయంలో దరఖాస్తు చేసి రూ. 2.71 లక్షలు కార్పొరేషన్‌కు పేరు మార్పునిమిత్తం పన్ను చెల్లించారు. ఖాళీ స్థలాన్ని కూడా పన్ను చెల్లించకుండా తాము మ్యానేజ్ చేస్తామని నమ్మించి తన వద్ద రూ.3 లక్షలు లంచం తీసుకున్నట్టు రామచంద్ర ప్రభు పేర్కొన్నారు. ఖాళీస్థలానికి గత మూడేళ్లుగా పన్ను చెల్లించకుండా కార్పొరేషన్ ఆదాయానికి రెవెన్యూ అధికారులు దాదాపు రూ.9 లక్షలు నష్టం చేకూర్చినట్టు గుర్తించిన కమిషనర్ రెవెన్యూ అధికారి కె.రవికుమార్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ కె.ఉదయ్ రంగా కుమార్‌లకు షోకాజ్ నోటీసులుజారీ చేశారు. 2710 గజాల స్థలంలో చిన్న ఇంటికి మాత్రం రూ.762 ఆస్తిపన్నుగా నిర్ధారించారు. రూ.3లక్షలు లంచం తీసుకుని మొత్తం ఆస్తికి పేరు మార్చకుండా 2021లో గత కమిషనర్ చల్లా అనురాధ పేరుతో అప్పటి అదనపు కమిషనర్ నిరంజన్ రెడ్డి ప్రొసీడింగ్స్ ఉత్తర్వులు ఇచ్చారు. అయితే ఆన్‌లైన్‌లో మార్పు చేయకపోవడం వల్ల ప్రభు కుమార్డు కృష్ణ చైతన్య బ్యాంకులో రుణం కోసం దరఖాస్తు చేయగా అసలు విషయం బయటపడింది. ఈమేరకు గత నెల 28న రామచంద్ర ప్రభు మొత్తం వ్యవహారంపై కమిషనర్‌కు ఫిర్యాదుచేయగా ఆమె ప్రాథమిక విచారణ చేశారు. ప్రభు వద్ద లంచం తీసుకున్న ఆరోపణతో పాటు ఖాళీస్థలానికి పన్ను వసూలు చేయకుండా కార్పొరేషన్‌కు రూ.9 కోట్ల ఆదాయం కోల్పోయేలా చేశారని కమిషనర్ గుర్తించారు. రెవెన్యూ అధికారి,రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లపైగతంలో కూడా అనేక ఆరోపణలు ఉన్నాయని తెలిసింది. అయినా రాజకీయ పలుకుబడి డబ్బుతో ఇప్పటివరకు కమిషనర్లను మేనేజ్ చేసుకుంటూ వస్తున్నారని సిన్సియర్ అధికారి అయిన చేకూరి కీర్తి మొత్తం వ్యవహారంపై విచారించి ఎటువంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే.

గురువులపై గురుతర బాధ్యత

ప్రజాశక్తి ఉపాధ్యాయ దినోత్సవంలో వక్తలు - ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

ప్రజాశక్తి-గుంటూరు

భావి భారత పౌరులైన విద్యార్థుల్ని తీర్చిదిద్దాల్సిన గురుతర బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని వక్తలు పేర్కొన్నారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రజాశక్తి తెలుగు దినపత్రిక ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక అరండల్‌పేట గీతారీజెన్సీలో నిర్వహించిన కార్యక్రమంలో గుంటూరు, పల్నాడు జిల్లాల్లోని పలువురు ఉపాధ్యాయులకు ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు అందచేశారు. తొలుత ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, ఉప విద్యాశాఖ అధికారి పి.వెంకటేశ్వరరావు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రజాశక్తి రూపొందించిన ఉపాధ్యాయ దినోత్సవ ప్రత్యేక సంచికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభకు ప్రజాశక్తి జిల్లా కన్వీనర్ బి.సుధాకిరణ్ అధ్యక్షత వహించారు. ఎమ్మెల్సీ లక్ష్మణరావు మాట్లాడుతూ తత్వశాస్త్ర అధ్యాపకుడిగా, రాష్ట్రపతిగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ సేవలు ఉపాధ్యాయులకు ఆదర్శమన్నారు. అన్ని రంగాలకు మానవ వనరుల్ని అందిస్తున్న ఉపాధ్యాయ వృత్తి, అన్ని వృత్తులకంటే గొప్పదని పేర్కొన్నారు. పేదల సమస్యలపై నిరంతరం వెలుగులోకి తీసుకొస్తున్న ప్రజాశక్తి దినపత్రిక ఇటువంటి సభలు నిర్వహించటం అభినందనీయం అన్నారు. ఉప విద్యాశాఖ అధికారి పి.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ఉపాధ్యాయులు ఒక ప్రణాళికా బద్ధంగా అమలు చేయాలని కోరారు. ప్రజాశక్తి చేస్తున్న కృషిని ఈ సందర్భంగా ఆయన ప్రత్యేకంగా కొనియాడారు. ప్రజాశక్తి జనరల్ మేనేజర్ జి.శివరామకృష్ణ మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని, వారి

డాక్టర్ సర్వేపల్లి రాధకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, డిప్యూటీ డిఇఒ వెంకటేశ్వరరావు, తదితరులు

సేవలను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు. ప్రస్తుత సమాజంలో అనేక పెడధోరణలు ఉన్నాయని, వాటికి విద్యార్థులు ఆకర్షితులు కాకుండా ఉన్నతంగా తీర్చిదిద్దాలని కోరారు. ప్రజాశక్తి సామాజిక బాధ్యతగా ప్రతి ఏటా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించి వారిని సన్మానిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎంవిఎస్ స్కూల్ ప్రిన్సిపాల్ ఎన్.తాండవకృష్ణ ప్రసంగించారు. అనంతరం ఎంపికైన ఉపాధ్యాయులు, అధ్యాపకులకు పురస్కారాలు అందచేశారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.ఆదిలక్ష్మి, యం.కళాధర్, ప్రజాశక్తి జిల్లా ఇన్‌ఛార్జి సిహెచ్.శంకర్, సిటీ ఇన్‌చార్జి సుధీర్, తెనాలి, పల్నాడు, నరసరావుపేట డివిజన్ ఇన్‌ఛార్జిలు జి ప్రభాకర్, ఎన్.కృష్ణ, జి ప్రేమ్‌సాగర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యలో మార్పులను అందిపుచ్చుకోవాలి

- ఉపాధ్యాయ దినోత్సవంలో కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి

- 27 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు పురస్కారాలు

ప్రజాశక్తి-గుంటూరు :ఆధునిక సమాజంలో విద్యలో వస్తున్న మార్పులను ఉపాధ్యాయులు అందిపుచ్చుకోవాలని జిల్లా కలెక్టర్ యం.వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. స్థానిక వెంకటేశ్వరా విజ్ఞాన మందిరంలో మంగళవారం విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. తొలుత డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. గుంటూరు తూర్పు నియోజక వర్గ ఎమ్మెల్యే ముస్తఫా అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కాలం మారిని పూర్వం నుండి నేటి వరకూ గురువు స్థానం మాత్రం మారలేదన్నారు. గత రెండు దశాబ్దాలుగా విద్యారంగంలో గుణాత్మక మార్పులు చోటు చేసుకుంటున్నాయని చెప్పారు. విద్యారంగంలో తగ్గుతున్న విలువలను పెంచటానికి ప్రభుత్వాలు అనేక సంస్కరణలు చేపడుతున్నాయని, వాటి అమలుకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఎమ్మెల్యే ముస్తఫా మాట్లాడుతూ పేద విద్యార్థులకు చదువులో ఎలాంటి ఇబ్బంది ఉండకూడదని ప్రభుత్వం అనేక కార్యక్రమాలు

చేపడుతుందని వివరించారు. ఎమ్మెల్యే మద్దాళి గిరిధర్ మాట్లాడుతూ విద్యార్థుల బంగారు భవిష్యత్‌కు బాటలు వేయటంలో తల్లిదండ్రులతోపాటు, గురువులపై గొప్ప బాధ్యత ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి, నగర మేయర్ కావటి శివనాగమనోహర్‌నాయుడు, డిప్యూటీ మేయర్ సజీల, డిఇఒ పి.శైలజ, గ్రంధాలయ పరిషత్ చైర్మన్ మందపాటి శేషగిరిరావు తదితరులు ప్రసంగించారు. కార్యక్రమంలో డిప్యూటీ డిఇఒ వెంకటేశ్వరరావు, ఉర్దూ డిఐ ఖాసిం తదితరులు పాల్గొన్నారు. అనంతరం జిల్లాలో ఎంపిక చేసిన హెచ్‌ఎంలు, స్కూల్ అసిస్టెంట్‌లు, ఎస్‌జిటిలు 22 మంది అలాగే, రాష్ట్ర ప్రభుత్వం ఇంగ్లీషులో బోధించే ఉపాధ్యాయులకు సెంటా ఆన్‌లైన్ పరీక్ష ద్వారా ఎంపికన చేసిన 5గురికి అవార్డులు అందచేశారు.

రాజధానిలో సిపిఎం సమరభేరి

ప్రజాశక్తి - తుళ్లూరు

పెరుగుతున్న ధరలకు హద్దే లేదు.. పెంచే వాడికి బుద్దే లేదు.. రోజురోజుకీ పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలను వెంటనే తగ్గించాలని సిపిఎం రాజధాని డివిజన్ కమిటి కార్యదర్శి ఎం రవి డిమాండ్ చేశారు. మంగళవారం రాజధాని ప్రాంతం తుళ్లూరు తహసీల్దార్ కార్యాలయం ఎదుట సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా జరిగింది. అధిక ధరలపై సిపిఎం సమరభేరి సందర్భంగా జరిగిన ధర్నాలో రవి మాట్లాడారు. విద్యుత్ పై అదనపు చార్జీలను ఉపసంహరించుకోవాలన్నారు. వందరోజుల్లో ధరలు తగ్గిస్తానని ప్రధాని మోడీ చెప్పిన మాటలు పచ్చి బూటకమని తేలిపోయిందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆహార పదార్థాలు, నిత్యవసరాలతో సహా అన్ని వస్తువుల మీద జిఎస్టి విధించడం,పెట్రోల్, డీజిల్ పై అధిక సెస్ వేయటం,ప్రజా పంపిణీ వ్యవస్థను నీరుకార్చడంతో ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. పన్నులు, ధరలు పెంచి సామాన్యుల పై భారాలు వేస్తూ,కార్పొరేట్ల జేబులు నింపేందుకు పాలకులు పడరాని పాట్లుపడుతున్నారని అన్నారు.ధరల కోరల్లో చిక్కుకొని పేదలు, మధ్యతరగతి ప్రజలు విలవిలాడుతున్నారని అన్నారు.మరో ప్రక్క విద్యుత్ చార్జీల అదనపు భారంతో ప్రజలు బెంబేలు పడుతున్నారని అన్నారు. మోడీ ఆదేశాలతో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న విద్యుత్ సంస్కరణలు ప్రజలపై పిడుగుపాటులా ఉన్నాయని అన్నారు. విద్యుత్ ఛార్జీలు పెంచనని చెప్పిన జగన్ మాట తప్పారని అన్నారు.విద్యుత్ చార్జీల భారాలతో పాటు అదనంగా స్మార్ట్ మీటర్ల భారాన్ని ప్రజలపై రుద్ది కార్పొరేట్లకు లాభాలు చేకూర్చేందుకు ప్రభుత్వం పరుగులు పెడుతుందని అన్నారు.స్మార్ట్ మీటర్ల ఆలోచన ప్రభుత్వం విరమించుకోవాలని

తుళ్లూరు తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నాలో సిపిఎం నాయకులు

కోరారు.విద్యుత్తును యూనిట్ ఒక రూపాయికి ప్రజలకు అందించాలని రవి డిమాండ్ చేశారు.పెరుగుతున్న ధరలను,విద్యుత్ ఛార్జీలను తగ్గించకపోతే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని రవి హెచ్చరించారు.సిపిఎం రాజధాని డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు ఎం భాగ్యరాజు, మాట్లాడుతూ,పెట్రోల్, డీజిల్ ధరల పెంపు రవాణా రంగంపై తీవ్ర ప్రభావాన్ని చూపుతోందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రోజుకో కొత్త రకం పన్ను లు విధిస్తూ ప్రజల జేబులు ఖాళీ చేస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. చివరకు చెత్త పైన కూడా పన్ను వేస్తున్నారని అన్నారు.అనంతరం తహసీల్దార్ కల్యాణి కి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సిపిఎం రాజధాని డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు వల్లభాపురం వెంకటేశ్వరరావు, డివిజన్ నాయకులు గడ్డం కష్ణ,పేరం బాబురావు, షేక్ జానీ, పైర్ల నాగమల్లేశ్వరరావు,రవి, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

యానిమేటర్లపై టార్గెట్ల ఒత్తిడి ఆపాలి

(మొదటిపేజీ తరువాయి)

విరుద్ధమని అన్నారు. వేతనాలు యానిమేటర్ల ఖాతాల్లోనే జమ చేయాలని డిమాండ్ చేశారు. సంఘం జిల్లా కార్యదర్శి విజయలక్ష్మి మాట్లాడుతూ యానిమేటర్లపై రాజకీయ వేధింపులు ఆపాలని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షురాలు దేబోరా మాట్లాడుతూ యానిమేటర్లకు రూ.10 లక్షల గ్రూప్ ఇన్సూరెన్స్ కల్పించాలని కోరారు. అనంతరం జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డికి, డిఆర్‌డిఎ పీడీకి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా పీడీ స్పందిస్తూ గేదెలు, గొర్రెలు, కోళ్లు పలానా చోటే కొనాలనే నిబంధన పెట్టమని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు విమల, రాఘవ, జ్యోతి, పద్మ, శిరీష, అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

మిర్చి వైపు పల్నాడు రైతు మొగ్గు

(మొదటిపేజీ తరువాయి)

నమోదు కావడం గమనార్హం. జిల్లాలో ఇప్పటి వరకు ఏ పంట వేయని రైతులు మిర్చి వైపు మొగ్గుచూపుతున్నారు. భారీ పెట్టుబడి పెట్టలేని వారు కంది,మినుము,పెసర, జొన్న, మొక్కజొన్న వైపు ఆసక్తి కనబరుస్తున్నారని అధికారులు తెలిపారు. గుంటూరు జిల్లాలో కూడా మెట్ట ప్రాంతంలో ఆరుతడి పంటలవైపు రైతులు అడుగులు వేస్తున్నారు.పత్తి సాగుకు సమయం దాదాపుగా పూర్తి అయింది. మిర్చి సాగుకు చివరి ప్రాంతం అయినపత్తిపాడు, తాడికొండ ప్రాంతాలకు కాల్వల నుంచినీరు వస్తుందన్న గ్యారంటీ లేదు. దీంతో ఆరుతడి పంటల వైపుదృష్టి సారిస్తున్నారు. నాగార్జున సాగర్ ఆయకట్టు పరిధిలో సేద్యానికి నీరు ఇవ్వలేమని జలవనరుల శాఖ అధికారులు ప్రకటించారు. కేవలం వర్షాధార పంటలు మాత్రమే వేసుకోవాలని చెబుతున్నారు.ఈపరిస్థితుల్లో మళ్లీ వర్షాలు ప్రారంభం కావడంతోమిర్చి రైతుల ఆశలు చిగురిస్తున్నాయి. ఇప్పటి వరకు సాగర్ జలాశయంలోనీరు లేకపోవడం వల్ల ఈఏడాది మిర్చిసాగు కూడా ఇంతవరకు ఊపందుకోలేదు. మిర్చికి తప్పని సరిగా రెండు మూడు తడులకు నీటి అవసరం ఉంది. సాగర్ నుంచి నీరురాకపోతే మిర్చి దిగుబడి తగ్గే ప్రమాదం ఉంది. దీంతోరైతులు మిర్చిసాగుకు ధైర్యంగా ముందుకు వెళ్లలేకపోయారు. వర్షాలు ముమ్మరంగా కురిస్తే మళ్లీ సాగు వైపు రైతులు పరుగులు పెట్టే అవకాశం ఉంది.

పంట రుణాల్లో కౌల్దార్లకు ప్రాధాన్యమివ్వాలి

15 రోజుల తర్వాత మళ్లీ సమీక్షిస్తాం : కలెక్టర్

ప్రజాశక్తి - గుంటూరు

ప్రాధాన్యత రంగాలను ప్రోత్సహించేందుకు లక్ష్యం మేరకు రుణాలివ్వాలని బ్యాంకర్లను జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి ఆదేశించారు. కలెక్టర్ అధ్యక్షతన డిఆర్‌సి సమావేశ మందిరంలో డిస్ట్రిక్ కన్సల్టెటీవ్ కమిటీ మీటింగ్ (డీసీసీ), డిస్ట్రిక్ లెవల్ రివ్యూ కమిటీ మీటింగ్ (డీఎల్‌ఆర్సీ) మంగళవారం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అత్యధికంగా పంటలు సాగు చేస్తోంది కౌలు రైతులేనని, అయినా వారికి చాలా తక్కువగా రుణాలిస్తున్నారని, ఇక మీదట వారికి ప్రాధాన్యమిచ్చి మంజూరును వేగవంతం చేయాలని చెప్పారు. కౌలు రైతులకు రుణాలపై 15 రోజుల తర్వాత బ్యాంకర్లు, వ్యవసాయ శాఖాధికార్లతో మళ్లీ ప్రత్యేకంగా సమీక్షిస్తామని అన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో ఆశించిన స్థాయిలో గహ నిర్మాణ రుణాలు, విద్యా రుణాలు మంజూరు చేయలేదని, వీటిపై ప్రత్యేక దష్టి పెట్టాలని, చిరు వ్యాపారులకు పెట్టుబడి కోసం వడ్డీ రాయితీతో అందించే జగనన్న తోడు 7వ విడత రుణాలు పెండింగ్ లేకుండా మంజూరు చేయాలని అన్నారు. అడవితక్కెళ్ళపాడు, వెంగళాయపాలెంలో టిడ్కో గహాల లబ్ధిదారులకు బ్యాంకు లింకేజీ రుణాలు 15 రోజుల్లో అందించాలన్నారు. గ్రామీణ యువతకు ఉపాధి కోసం యూనియన్ బ్యాంకు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శిక్షణ కేంద్రంలో ప్రస్తుతం ఉపాధికి డిమాండ్ ఉన్న వత్తులపై శిక్షణిచ్చేందుకు కార్యాచరణ రూపొందించాలన్నారు. వివిధ పథకాలకు సంబంధించి లక్ష్యాలు, పెండింగ్ వివరాలను బ్యాంకుల వారీగా నివేదించాలని ఎల్‌డిఎం మహిపాల్‌రెడ్డిని ఆదేశించారు. సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ విజయరత్నం, యూనియన్ బ్యాంక్ ఎజిఎం అశ్వత్ నాయక్, ఆర్బీఐ ఎజిఎం ఆర్‌కె హనుమ కుమారి, నాబార్డు డిడిఎం జి.శరత్‌బాబు, జిల్లా వ్యవసాయ శాఖాధికారి ఎన్.వెంకటేశ్వర్లు, ఉద్యాన శాఖాధికారి రవిందర్, డిఆర్‌డిఎ పీడీ హరిహరనాథ్, ఎస్సీ, ఎస్టీ ఛాంబర్ అఫ్ కామర్స్ కో-ఆర్డినేటర్ పరిమళ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి

ఉపాధ్యాయులను కించపర్చడం తగదు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ప్రస్తుత సమాజంలో చిత్ర పరిశ్రమ ఉపాధ్యాయులను జోకర్ లా చూపించడం బాధాకరంగా ఉందని ఆసుపత్రి సూపరింటెం డెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం జనరల్ సర్జరీ ఒ పి లో ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ పవిత్రమైన ఉపాధ్యాయ వృత్తిని చులకన గా చూపిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఎప్పుడైతే హస్యాస్పదంగా చూపిస్తున్నారో విద్యార్థులు ఉపాధ్యాయులను ఆట పట్టిస్తున్నారని ఆయన అన్నారు. ఆసుపత్రిలో పేషంట్ వైద్యులకు టీచర్ లాంటి వారని ఆయన చెప్పారు. పేషంట్ల నుంచి నేర్చుకోవడానికి అవకాశం కలుగుతుందని ఆయన అన్నారు.

తల్లీబిడ్డలను సురక్షితంగా చేర్చండి

తల్లీబిడ్డలను సురక్షితంగా వారు కోరుకున్న చోటకు తీసుకెళ్లాల్సిన బాధ్యత డ్రైవర్ల పై ఉందని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ సూచించారు. మంగళవారం బాలింతల వార్డును ఆయన పరిశీలించారు. బాలింతలు కోరుకున్న చోట తీసుకుని వెళ్లడం లేదని ఫిర్యాదులు వస్తుందటం తో డి ఈ ఒ, ఆరోగ్య మిత్ర, తల్లి బిడ్డ ఎక్స్‌ప్రెస్ వాహనాల డ్రైవర్లతో ఆయన మాట్లాడారు. డ్రైవర్లకు నచ్చిన చోట పంపించాలని చూస్తే సహించనని ఆయన హెచ్చరించారు. ఆసుపత్రి లో 13 తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ వాహనాలు అందుబాటులో ఉండగా కేవలం ఆరు, ఏడుగురు మాత్రమే పని చేయడం వల్ల బాలింతలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఆసుపత్రి అభివృద్ధి కోసం పట్టపు బసవపున్నయ్య జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు నాలుగు మినరల్ వాటర్ కూలర్ లను అందించడం అభినందనీయమని అన్నారు. మానసిక వైద్య విభాగం సమీపంలో, మెడికల్ స్టోర్‌లో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ కూలర్‌ల ను ఆయన ప్రారంభించారు. కొంతమంది వాటర్ కూలర్లను పాడు చేసేందుకు కుట్రలు పన్నుతున్నారని అలాంటి వారిపై పోలీసులకు ఫిర్యాదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. సివిల్ సర్జన్ ఆర్ యం ఒ డాక్టర్ సతీష్ కుమార్, నర్సింగ్ సూపరింటెండెంట్ ఆశా సజని, పట్టపు గోపాల కృష్ణ పాల్గొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ స్టోర్ లో ఏర్పాటు చేసిన ఆక్వా వాటర్ కూలర్ ను ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ ప్రారంభించారు.

త్వరలో క్షయ నియంత్రణ కేంద్రం మార్పు

ప్రభుత్వ ఆసుపత్రిలోని తాత్కాలిక జిల్లా క్షయ నియంత్రణ కేంద్రాన్ని నూతన భవనంలోకి మార్చేందుకు తగు చర్యలు తీసుకుంటామని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ అన్నారు. క్షయ నియంత్రణ కేంద్రాన్ని సందర్శించారు. కేంద్రం లో పని చేస్తున్న సిబ్బంది తో మాట్లాడిన తర్వాత ఆయన మీడియా తో మాట్లాడారు. గతం లో రైల్వే స్టేషన్ ఎదురు గా ఉన్న క్షయ నియంత్రణ కేంద్రాన్ని తాత్కాలికంగా మార్చారని ఆయన గుర్తు చేశారు. దీని వల్ల రోగులు ఎక్కడికి వెళ్లాలో తెలియక ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లా గా ఉన్న సమయంలో వేలాది మంది టి బి రోగులువచ్చే వారన్నారు. జాతీయ ఆరోగ్య పథకం కింద టి బి రోగులకు వివిధ రక్త పరీక్షలు ఈ కేంద్రం లో నిర్వహిస్తున్నారని ఆయన అన్నారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న కమిషనర్

పారిశుధ్య పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

ప్రజాశక్తి - గుంటూరు

పారిశుధ్య పనుల్లో నిర్లక్ష్యంగా ఉండే అధికారులు, సిబ్బందిపై కఠిన చర్యలు తప్పవని నగర కమిషనర్ కీర్తి చేకూరి స్పష్టం చేశారు. పాత గుంటూరులోని పలు ప్రాంతాల్లో పారిశుధ్య పనులను కమిషనర్ మంగళవారం తనిఖీ చేశారు. పారిశుధ్య నిర్వహణపై ప్రజల నుండి ఫిర్యాదులు వస్తున్నాయని, కొందరు శానిటేషన్ కార్యదర్శులు, ఇన్‌స్పెక్టర్లు పని వేళల్లో విధుల్లో ఉండడంలేదని తమ దష్టికి వచ్చిందని అన్నారు. ఇకపై ఆకస్మికంగా తనిఖీలు చేసి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రోడ్ల మీద వ్యర్థాలు వేసే వీధి వ్యాపారులపై అపరాధ రుసుం విధించాలన్నారు. గార్బేజ్ పాయింట్స్‌పై ప్రత్యేక దష్టి పెట్టాలన్నారు. ప్రతిరోజూ మధ్యాహ్నం చేపట్టే గ్యాంగ్ వర్క్ డివిజన్ల వారిగా రోజువారీ షెడ్యూల్ పంపాలని ఎంహెచ్‌ఒను ఆదేశించారు. పారిశుధ్య పనుల పర్యవేక్షణకు నోడల్ అధికారులనూ నియమిస్తామన్నారు. పర్యటనలో ఎంహెచ్‌ఒ డాక్టర్ భానుప్రకాష్, ఎస్-ఎస్ ఆయుబ్ ఖాన్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు ఎం.ఐజాక్, నాగేశ్వరరావు, శానిటేషన్ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు కమిషనర్ శుభాకాంక్షలు

విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దేది ఉపాధ్యాయులేనని నగర కమిషనర్ కీర్తి చేకూరి అన్నారు. పాత గుంటూరు నందివెలుగు రోడ్‌లోని అప్పర్ ప్రైమరీ పాఠశాలను కమిషనర్ మంగళవారం సందర్శించి ఉపాధ్యాయులకు టీచర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి ఇంగ్లీష్, మ్యాథ్స్‌లో వారి సామర్థ్యాన్ని పరీక్షించారు. మధ్యాహ్న భోజన తయారీని పరిశీలించారు.

మేయర్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

మేయర్‌కు ఔట్‌సోర్సింగ్ కార్మికుల వినతి

ప్రజాశక్తి - గుంటూరు

తమ సమస్యలను పరిష్కారం కోసం మేయర్ కావటి శివనాగ మనోహర్ నాయుడుకు కార్పొరేషన్ ఔట్‌సోర్సింగ్ కార్మికులు మంగళవారం వినతిపత్రం ఇచ్చారు. మరణించిన కార్మికుల కుటుంబంలో వారికి కారుణ్య నియామకం కింద అవకాశం కల్పించాలని, 60 ఏళ్లు నిండిన వారు రిటైరైతే వారి కుటుంబంలో మరొకరికి గతంలో మాదిరి అవకాశం కల్పించాలని కోరారు. కార్పొరేషన్‌లోని వివిధ విభాగాల్లో పనిచేస్తున్న కార్మికులు, ఉద్యోగులకు వైద్య శిబిరాలు నిర్వహించడంతోపాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని, బ్యాంకు రుణాలిప్పించాలని విన్నవించారు. మేయర్ స్పందిస్తూ కార్మికుల సంక్షేమానికి, సమస్యల పరిష్కారానికి తాము కట్టుబడి ఉంటామన్నారు. వైద్యశిబిరాలు నిర్వహిస్తామని చెప్పారు. కార్యక్రమంలో ది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మున్సిపల్ ఇంజనీరింగ్ టౌన్ ప్లానింగ్ అండ్ శానిటేషన్ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ నాయకులు ఇ.మధుబాబు, కార్మికులు పాల్గొన్నారు.

తాడేపల్లి కొండపోరంబోకు, గ్రామకంతం స్థలాల క్రమబద్ధీకరణ

ప్రజాశక్తి-తాడేపల్లి

సోమవారం జరిగిన సమరభేరిలో వందలాది మందితో సంతకాలు చేయించి అర్జీలు అందజేసిన సిపిఎం తాడేపల్లి పట్టణంలోని కొండపోరంబోకు, గ్రామకంతం స్థలాల క్రమబద్ధీకరణ ప్రక్రియ ప్రారంభమైనట్లు స్థానిక ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి మంగళవారం ప్రకటించారు. స్థానిక ఎంఆర్‌ఒ కార్యాలయం వెలుపల మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. పట్టణంలోని బోసుబొమ్మసెంటర్, పద్మశాలీ బజార్, నెహ్రూబొమ్మ సెంటర్, రన్నింగ్ రూమ్ సెంటర్, ముగ్గురోడ్డు, సంజీవనగర్, పోలకంపాడు, సీతానగరం ప్రాంతంలోని కొండ పోరంబోకు స్థలాలకు క్రమబద్ధీకరించి ఇళ్లపట్టాలు ఇవ్వాలని సిపిఎం గతం నుంచి పోరాడుతుంది. సోమవారం జరిగిన సమరభేరి కార్యక్రమంలో వందలాది మందితో సంతకాలు సేకరించి అర్జీల రూపంలో అందజేశారు. కొండపైన నివాసం ఉంటున్న ప్రజలతోపాటు గ్రామకంతంలో నివాసం ఉంటున్న స్థలాలకు క్రమబద్ధీకరణ చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు వివరించారు. ఇప్పటికే ఈ ప్రాంతంలో 22-ఎ కింద ఉన్న సుమారు 13.5 ఎకరాల భూమి దీనికి సంబంధించి క్రమబద్ధీకరణ పూర్తయ్యిందని ఎమ్మెల్యే చెప్పారు. మిగిలిన 43 ఎకరాలకు సంబంధించి కూడా క్రమబద్ధీకరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీనిచ్చారు. దీంతో పేద ప్రజల కోరిక నెరవేరుతుందని చెప్పారు. క్రమబద్ధీకరణ జరిగిన తరువాత ఆ స్థలాలను రిజిస్ట్రేషన్లు యధావిధిగా జరుగుతాయని తెలిపారు. మొత్తం 1300 కుటుంబాలకు లబ్ధి చేకూరుతుందని ఆయన చెప్పారు.

నేడు ఆజాద్‌కు సన్మానం

ప్రజాశక్తి-తాడేపల్లి

తాడేపల్లి నులకపేట ప్రాంతంలో గత 14 సంవత్సరాలుగా విద్యా రంగంలో సేవలందిస్తున్న రాయల్ హైస్కూల్ ప్రిన్సిపల్ ఆజాద్‌కు బుధవారం సన్మానం జరగనుంది. విజయవాడ చిల్డ్రన్స్ అండ్ ట్యుటోరియల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిఏటా నిర్వహించే ఉత్తమ ఉపాధ్యాయుల సత్కారానికి ఈ సంవత్సరం ఆయన ఎంపికయ్యారు.

కోర్టు నోటీసు

In the Court of the II Addl. District Judge: Guntur,
I.A.NO. 159/2022,
I.A.No.160/ 2022
in/and
S.O.P. NO.112/2022

Between:
Rev. Daggumalli Solamon Raju & others ......Petitioners
And
Rt.Rev. Dr.Chintala Elia and 5 others . ... Respondents

To.
R1.-Rev. Dr. Chintala Elia S/o Vandanam.Aged 67 yrs. Self pro-claimed Moderator / President. Andhra Evangelical Lutheran Church (AELC) Becker Compound, Guntur-522002.
R2.- Mr. Lazarus, S/o.L Abraham. Aged about 45 yrs, Claiming as Treasuther Andhra Evangelical Lutheran Church (AELC) Becker Compound, Guntur - 522002.

పై నంబరు I.A. NO.159/2022., I.A.NO.160/2022/ మరియు S.OP. NO. 112/2022 లోని ఒకటవ మరియు రెండవ ప్రతివాదులు అయిన మీకు శ్రీ కోర్టు వారి దావ నోటీసులు పంపినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీకు substituted service, పేపర్ ప్రకటన ద్వారా తెలియ పరచమని ఆర్డరు వేసినారు. సదరు ఆర్డరు ప్రకారము మీరు 14-09-2023న ఉదయం 10:30 నిముషాలుకు పై తెలిపిన కోర్టునకు మీరు స్వయంగా కానీ మీ అడ్వకేట్ ద్వారా గాని హాజరు అయ్యి మీ ఆక్షేపణలు తెలియపరచుకోవలెను. లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును అని ఈ నోటీసు ద్వారా తెలియపరచడమైనది.

వాయిదా తేదీ :14-09-2023

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

Dr. S.SAM SUNDAR JAYARAJU.
Rtd. Dist Judge. 94402 35617
Sri S.YEDUKONDALU,
98493 73199
Sri. B. BAJEE, 96182 06193.
Advocates, High Court of A.P
గుంటూరు.
పిటీషనర్స్ తరఫున అడ్వకేట్స్

నోటీసు
మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టు, సత్తెనపల్లి.
ఓ.యస్.నెం. 308/2020

బిట్వీన్ :
1. చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్, దొడ్లేరు బ్రాంచి రి. బై ఇట్స్ మేనేజర్ .... వాది
మరియు
1. వల్లాల వెంకట్రావు
2. నందిపాటి ఇస్రాయిల్ .... ప్రతివాదులు

టు
డి2 : నందిపాటి ఇస్రాయిల్, తండ్రి పౌలేష్, డోర్ నెం. 9-167, పెరికపాడు గ్రామం, క్రోసూరు మండలం, పల్నాడుజిల్లా.

పై నెంబరు దావాలో 2వ ప్రతివాదైన నీకు అనేక మార్లు సమన్లు పంపిననూ, తీసుకోనందున, శ్రీ కోర్టువారు పేపరు ప్రకటన ద్వారా తెలియపర్చమని కోరినందున ఈ ప్రకటన ద్వారా తెలియపర్చడమైనది. పై దావాలో నీ హాజరు కొరకు తేది: 12-9-2023కి వాయిదా వున్నందున, ఆ రోజు ఉదయం 10-30 గం.లకు శ్రీ కోర్టువారి ఎదుట వ్యక్తిగతంగా గాని లేదా వకీలు ద్వారా గాని హాజరై నీకు గల ఆక్షేపణలు తెలుపుకొన వలసినది. లేనియెడల నీ పరోక్షమున పై నెంబరు దావా తీర్మానించెదరు.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులననుసరించి)

వాయిదా: ది.12-9-2023
సత్తెనపల్లి.
తేది :4-9-2023

ఇట్లు
అనుమోలు జయరామ్,
వాది తరఫు న్యాయవాది, సత్తెనపల్లి.
సెల్ : 94404 31162

మహారాజశ్రీ నరసరావుపేట అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో..
I.P 18/ 2021

Between:-
గరికపాటి హనుమంతరావు S/o వెంకటేశ్వర్లు (లేట్) D.No. 1-1, మెయిన్ రోడ్డు, పోస్ట్ ఆఫీస్ వద్ద, ముప్పాళ్ల గ్రామం, ఈపూరు మండలం, పల్నాడు జిల్లా, వినుకొండ జె.సి జె.సి. ....పిటిషనర్.
V/S
దండే ప్రకాశరావు మరియు 21 మంది ఇతరులు ... రెస్పాండెంట్స్.

R18) వనిపెంట పిచ్చిరెడ్డి S/o రామిరెడ్డి, బంగారం వ్యాపారం, గౌతమ్ జువెల్లరి, శివునిబొమ్మ సెంటర్, నరసరావుపేట పట్టణం & మండలం, పల్నాడు జిల్లా.

సదరు పై నెంబర్ పిటిషన్ లోని పిటిషనర్ తనను ఇంసాల్వెంటుగా ప్రకటించమని ఇందలి రెస్పాండెంట్స్ పై ఐపి దాఖలు చేసి ఉన్నారు. సదరు కోర్టు వారి ద్వారా మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపినను తీసుకొనక కాలయాపన చేసినందున ఈ పేపర్ ప్రకటన ద్వారా మీ నోటీసు నిమిత్తం తెలియజేయడమైనది. 27-09-2023 వ తేదీకి వాయిదా అయి ఉన్నది. సదరు వాయిదా తేదీన ఉదయం 10:30 గం.ని లకు శ్రీ కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా కానీ లేదా న్యాయవాది గారి ద్వారా కానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమందు తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు మేరకు.

వాయిదా తేదీ. 27-09-2023.

ఇట్లు.
బొల్లా సురేష్,
పిటిషనర్ తరఫు న్యాయవాది,
నరసరావుపేట, పల్నాడు జిల్లా.
సెల్ : 9676765777.

కోర్టు ప్రకటన

In the Court of the AP Co operative Tribunal at Vijayawada
O.P No: 21/2022
Between:-
Kakatiya Mutually Aided thirft ..... Petitioner
And
Kodidela ChennakeshavaRao ....Respondent
To,
Kodidela Chennakeshavarao, S/o Galeyya, age 48, D.No.10-71-3, Ist floor, Adrsh Public School, Chenchupet, Tenali .
.... Respondent

పై నెంబరు పిటీషన్ లో ది.12-09-2023వ తేదికి వాయిదా అయివున్నది. కనుక సదరు వాయిదా రోజు ఉదయం 10.30ని॥లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ, లేక మీ న్యాయవాది ద్వారా గానీ,హాజరై ఏమైన ఆక్షేపణలు వున్నయెడల తెలుపు కొనవలెను. లేనియెండల వరోక్షమున విచారించి తీర్మాంచెదరని యిందు మూలంగా తెలియ జేయడమైనది.

(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది 12-09-2023
ఇట్లు:-
చుక్కపల్లి భాను ప్రసాద్, న్యాయవాది.
గుణదల, విజయవాడ.
ఫోన్: 9391451446

ఉన్నతంగా తీర్చిదిద్దేది ఉపాధ్యాయులే

- ఉపాధ్యాయ దినోత్సవంలో అధికారులు, ప్రజాప్రతినిధులు
- ఎంపిక చేసిన 54 మందికి అవార్డులు, సత్కారం

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులు ఉన్నతస్థాయికి ఎదిగేలా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ అన్నారు. పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేటలో విద్యాశాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం మంగళవారం నిర్వహించారు. తొలుత డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలకు అర్థమయ్యేలా, గుర్తుండేలా బోధించాలని, ప్రశ్నించే తత్వాన్ని, తెలుసుకోవాలనే తపనను కలిగించాలని అన్నారు. విద్యార్థుల్లో శాస్త్రీయ ధృక్పథం, సృజనాత్మకతను పెంపొందించాలని సూచించారు. ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పిల్లలకు అంకితభావంతో పాఠాలు చెప్పే ఉపాధ్యాయులంతా ఉత్తమ ఉపాధ్యాయులేనని అన్నారు. ప్రత్యక్ష భోధనకు ప్రత్యామ్నాయం లేదన్నారు. ఉపాద్యాయులు గౌరవమైన పాత్ర పోషిస్తున్నారని, తల్లితండ్రుల తరువాత స్థానం గురువుదేనని అన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ఫలితాలు సాధించాలని, అప్పుడే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరుగుతుందని చెప్పారు. ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ హెన్రి క్రిష్టీన మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తిలో ఒడిదుడుకులను తమ తల్లితండ్రుల ద్వారా ప్రత్యక్షంగా చూశానని, ప్రతి ఉపాధ్యాయునికి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆదర్శప్రాయమని అన్నారు. అనంతరం ఎంపిక చేసిన 54 మంది ఉపాధ్యాయులను సత్కరించారు. తొలుత మున్సిపల్ బాలిక పాఠశాల విద్యార్థులు ప్రార్ధనా గీతం ఆలపించారు. ఆక్స్‌ఫర్డ్, శంకరభారతిపురం పాఠశాలల విద్యార్థులు నృత్య ప్రదర్శన చేశారు. జిల్లా విద్యాశాఖాధికారి కె.శామ్యూల్, ట్రైనీ కలెక్టర్ కల్పశ్రీ, ముదిరాజ్ కార్పొరేషన్ డైరెక్టర్ స్వామి, షేక్ కార్పొరేషన మెంబర్ జానిబాషా, జెడ్‌పిటిసి హరీష్, ఎంపిపి శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయులను సత్కరిస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే, జెడ్‌పి ఛైర్‌పర్సన్ తదితరులు

ధరలు తగ్గించాలని సిపిఎం వినతి

ప్రజాశక్తి-సత్తెనపల్లి

విద్యుత్ ఛార్జీలు, నిత్యవసర వస్తువుల ధరలు, పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని, నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలని సిపిఎం పట్టణ కార్యదర్శి డి.విమల డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం స్థానిక తహశీల్దార్ సురేష్‌కు వినతి పత్రం అందజేశారు. విమల మాట్లాడుతూ నిత్యవసర వస్తువుల ధరలు రోజురోజుకీ పెరిగిపోతున్నాయని, పేద, మధ్యతరగతి ప్రజానీకం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. గ్యాస్ సిలిండర్ రూ.450 నుండి రూ.1200కు పెంచారని, పెట్రోల్, డీజిల్ ధరలు పెరగడంతో అనివార్యంగా నిత్యావసర వస్తువుల ధరలు కూడా పెరిగాయని అన్నారు. తాను అధికారంలోకి వస్తే విద్యుత్ చార్జీలను పెంచబోమని చెప్పిన జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి రాగానే ఇప్పటికి ఏడుసార్లు విద్యుత్ ఛార్జీలు పెంచారని విమర్శించారు. కేంద్రం ప్రభుత్వం తెచ్చిన విద్యుత్ సంస్కరణలు ప్రజలకు భారంగా పరిణమించాయని, అయినా ఆ విధానాలనే రాష్ట్రంలో అమలు చేస్తున్నారని విమర్శించారు. అనంతరం 13, 14 వార్డు సచివాలయంలో వినతి పత్రం అందజేశారు. నాయకులు ఎ.వీరబ్రహ్మం, కె.శివదుర్గారావు, ఎం.జగన్నాథరావు, జె.రాజకుమార్, ఎ.వెంకట్ నారాయణ, పి.సూర్యప్రకాశరావు, హనుమంతరావు, పి.మహేష్, ఆర్.పూర్ణచంద్రరావు పాల్గొన్నారు.

తహశీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న సిపిఎం నాయకులు

నీరు సరిగా లేకుంటే మిర్చి సాగు వద్దు

ప్రజాశక్తి-నాదెండ్ల : మండల కేంద్రమైన నాదెండ్లలోని రైతు భరోసా కేంద్రాన్ని జిల్లా వ్యవసాయాధికారి ఐ.మురళి మంగళవారం తనిఖీ చేశారు. ఈ-క్రాప్ నమోదు, ఎరువుల విక్రయాలు, తదితర రికార్డులను పరిశీలించారు. ఈ-క్రాప్ నమోదును వేగవంతం చేయాలని, నమోదు చేసుకున్న రైతులను ఇకెవైసి చేయాలని సిబ్బందిని ఆదేశించారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా నాణ్యమైన ఎరువులు విత్తనాలు అందజేయాలన్నారు. అనంతరం చందవరం గ్రామంలో పంట నమోదును పరిశీలించారు. ఆ సమయంలో మిర్చి పైరు నాటుతున్న రైతులతో మాట్లాడారు. సరైన నీటి ఆధారం లేకుండా సాగు చేయొద్దని, ప్రత్యామ్నాయ పంటలైన కంది, శెనగలు వేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం డిడిఎ శివకుమారి ఎడిఎ పి.మస్తానమ్మ, ఏవో హరిప్రసాద, విఎఎ అనుపమ, వెంకటేష్, కాటంరాజు పాల్గొన్నారు.

పథకాలకు అడ్డుగా ఉన్న మెమో 1214ను రద్దు చేయాలి

- చిలకలూరిపేటలో భవన నిర్మాణ కార్మికుల భారీ ర్యాలీ
- సమస్యలపై మంత్రి విడదల రజినికి రాయబారం

ప్రజాశక్తి - చిలకలూరిపేట

భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాల అమలకు అడ్డంకిగా ఉన్న మెమో 1214ను వెంటనే రద్దు చేయాలని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి విడదల రజిని వద్దకు భవన నిర్మాణ కార్మికులు మంగళవారం సామూహిక రాయబారం నిర్వహించారు. భవన నిర్మాణ ఇతర కార్మిక సంఘం (సిఐటియు) ఆధ్వర్యంలో స్థానిక కళామందిర్ సెంటర్‌లోని నిర్మాణ కార్మికుల అడ్డా నుంచి భారీ ర్యాలీగా చౌత్ర సెంటర్ మీదుగా ఎన్ఆర్‌టి సెంటర్లోని మంత్రి కార్యాలయానికి వెళ్లారు. అనంతరం కార్యాలయంలోని విడుదల గోపికి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.ఆంజనేయులు నాయక్ మాట్లాడుతూ 2019 వరకు భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు అమల య్యాయని, నాలుగున్నరేళ్లుగా అమలు కావడం లేదని చెప్పారు. పల్నాడు జిల్లాలో 2248 క్లెయిమ్‌లకు సంబంధించి రూ.6 కోట్లు కార్మికులకు రావాల్సి ఉందని, వీటిని వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి సిలార్ మసూద్ మాట్లాడుతూ గతంలో కార్మికులు ప్రమాదం వశాత్తు మరణిస్తే రూ.5 లక్షలు ఇచ్చే వారని, ప్రస్తుతం దానిని 10 లక్షలుగా ఇవ్వాలని, సంక్షేమ బోర్డును కాపాడాలని, క్రొత్త కార్డులు నెలలో ఇవ్వాలని, 60 ఏళ్ల దాటిన వారికి రూ.6 వేల పెన్షన్ ఇవ్వాలని కోరారు. పెళ్లి కానుకను చదువును ముడి పెట్టటం వల్ల చాలా మంది లబ్ధి పొందలేక పోతున్నారని అన్నారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎ.ప్రసాదరావు, నాయకులు ఆంజనేయులు, కె.సురేష్, ఆర్.ఆంజనే యులు, బి.కొండలు సిఐటియు మండల కార్యదర్శి పి.వెంకటేశ్వర్లు, వెంకట్రావు, ఎం.విల్సన్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఎం.రాధాకృష్ణ, విసికె పార్టీ అధ్యక్షులు ముత్తయ్య, వివిధ సంఘాల నాయకులు ఎ.మోహన్, కారుచోల రోశయ్య, కాకాని రోశయ్య, ఎస్.బాబు, బి.బాలకోటయ్య, కార్మికులు పాల్గొన్నారు.

గోపికి వినతిపత్రం ఇస్తున్న నాయకులు

మంత్రి కార్యాలయానికి ప్రదర్శనగా వెళ్తున్న కార్మికులు, నాయకులు

అధికారులతో మాట్లాడుతున్న జెసి

రీ సర్వేను త్వరగా పూర్తి చేయండి : జెసి

ప్రజాశక్తి - అచ్చంపేట

మిట్టపాలెం, గింజుపల్లి, ఓర్వకల్లు రెవెన్యూ గ్రామాల్లో 6 వేల ఎకరాల రీసర్వేను త్వరగా పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ ఆదేశించారు మంగళవారం అచ్చంపేట తహశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన ఆయన సర్వేయర్, రెవెన్యూ అధికారులతో సమావేశమయ్యారు. ఈ-క్రాప్ బుకింగ్ నమోదు వేగవంతం చేయాలని, గ్రామ సభల ద్వారా భూముల రీ సర్వే పై ప్రజలకు అవగాహన కల్పించాలని చెప్పారు. మండలంలో ఎత్తిపోతల నిర్వహణ ఆగిపోయిన విషయంపై మాట్లాడుతూ 25 శాతం రైతుల భాగస్వామ్యంతో రైతులు వాటిని కొనసాగించుకోవాలని, కాల్వల ద్వారా చెరువులు నింపాలన్నారు. జెసి వెంట ఆర్‌డిఒ రాజకుమారి, తహశీల్దార్ కె.పద్మాదేవి ఉన్నారు.

హద్దు రాళ్లు తొలగించారని ఫిర్యాదు

రెవెన్యూ అధికారులు సర్వే చేసి వేసిన హద్దురాలను తొలగించారంటూ గ్రంథసిరికి చెందిన పరుచూరి అనురాధ జెసికి ఫిర్యాదు చేశారు. వేల్పూరు రెవెన్యూ పరిధిలోని గ్రంథసిరిలో సర్వేనెంబర్ 154లో 1.84 ఎకరాలను రెవెన్యూ అధికారులు, పోలీసుల సమక్షంలో హద్దులు వేయగా మరుసటి రోజే గ్రామానికి చెందిన కుంభ నాగేశ్వరావు తొలగించారని చెప్పారు. దీనిపై చర్యలు తీసుకోవాలని అధికారులను జెసి ఆదేశించారు.

ఎనలేనివి మదర్ థెరిస్సా సేవలు

ప్రజాశక్తి-సత్తెనపల్లి

పేదలకు మదర్ థెరిస్సా చేసిన సేవలు మరువలేనివని మదర్ థెరిస్సా హాస్పటల్ వైద్యులు నాగోతు ప్రకాష్ అన్నారు. పట్టణంలోని మదర్ థెరిస్సా ఆస్పత్రిలో మంగళవారం నిర్వహించిన వర్ధంతి సభలో థెరిస్సా చిత్రపటానికి డాక్టర్ ప్రకాష్ పూలమాలలేసి నివాళులర్పించారు. డాక్టర్ వై.అనిత, డాక్టర్ లోకేష్ కుమార్, డాక్టర్ బ్రహ్మయ్య, డాక్టర్ పుష్పనాథ్, సిబ్బంది పాల్గొన్నారు.

కృష్ణవేణి డిగ్రీ కాలేజీలో ఘనంగా టీచర్స్‌డే

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

భావి పౌరులకు విద్యా బుద్ధులు నేర్పి సమాజానికి అందించే ఉపాధ్యాయులే సమాజ నిర్మాతలని కృష్ణవేణి డిగ్రీ కళాశాలల ప్రిన్సిపల్ నాతాని వెంకటేశ్వర్లు అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన సభలో ప్రిన్సిపల్ దంపతులతో పాటు అధ్యాపకులను విద్యార్థులు సత్కరించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయులకు ప్రత్యేక స్థానం ఉందని, రాజు, మంత్రి, ఇంజినీరు, డాక్టర్ ఇలా ఎవరైనా ఒక గురువుకు శిష్యులేనని అన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో ఘనంగా గురుపూజోత్సవం

గీతాంజలి హైస్కూల్లో

ప్రజాశక్తి - గుంటూరు : ఏటి అగ్రహారం రామిరెడ్డి నగర్‌లోని గీతాంజలి హైస్కూల్లో నిర్వహించిన కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ షేక్ హుస్సేన్ మాట్లాడుతూ విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దేది ఉపాధ్యాయులేనని, వారిని గౌరవించాలని అన్నారు. కార్యక్రమంలో స్కూల్ హెచ్ఎం షేక్ షాంషబాద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నవీన స్కూల్‌లో

స్థానిక నగరాల్లోని నవీన స్కూల్‌లో నిర్వహించిన వేడుకల్లో ఉపాధ్యాయులకు విద్యార్థులు పుష్పగుచ్ఛాలిచ్చి శుభాకాంక్షలు తెలిపారు. పాఠశాల చైర్మన్ వై.చిన్నపరెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం ఉపాధ్యాయుల మీద గౌరవభావం తగ్గుతోందని, ఇది సరైందని కాదని అన్నారు. ఉపాధ్యాయుల మీద గౌరవం కలిగినప్పుడే విద్యార్థులకు విలువలతో కూడిన విద్య అందుతుందన్నారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ చిన్నమ్మ, హెచ్ఎం నవీన్, డైరెక్టర్లు మాధవి, సునీత, అంజిరెడ్డి పాల్గొన్నారు.

ప్రజ్ఞా పాఠశాలలో

స్థానిక నగరంపాలెం ప్రజ్ఞ మెడి, టెక్నో పాఠశాలలో ఉపాధ్యాయులను విద్యార్థులు సత్కరించారు. పాఠశాల కరస్పాండెంట్ నాయుడు చక్రనాగ్ మాట్లాడుతూ మారుతున్న కాలానికి, విద్యా విధానానికి అనుగుణంగా నైపుణ్యాలను అందిపుచ్చుకుని విద్యార్థులను సమగ్రంగా తీర్చిదిద్దుతున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నాయుడు కోటేశ్వరరావు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విజ్ఞాన్ యూనివర్శిటీలో

చదువుతో పాటు విలువలనూ నేర్పడం ఉపాధ్యాయుని బాధ్యతని విజ్ఞాన్ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్ అన్నారు. వడ్లమూడిలోని విజ్ఞాన్ విశ్వవిద్యాలయం, విజ్ఞాన్స్ జూనియర్ కళాశాలలో నిర్వహించిన వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్ మాట్లాడుతూ దేశ భవిష్యత్తు ఉపాధ్యాయుడి చేతుల్లో ఉందని, భావి పౌరులను తీర్చిదిద్దాల్సిన బాధ్యత అతడిదేనని చెప్పారు. విజ్ఞాన్స్ జూనియర్ కళాశాలలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ అద్దంకి శ్రీనివాస్ మాట్లాడుతూ అత్యున్నతమైనది ఉపాధ్యాయ వృత్తేనని అన్నారు. అనంతరం పలు క్రీడల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. విజ్ఞాన్స్ విద్యాసంస్థల సమన్వయకర్త జి.శ్రీకూర్మనాథ్, ప్రిన్సిపల్ జె.మోహనరావు, ఆయా విభాగాల డీన్లు పాల్గొన్నారు.

టిజెపిఎస్ కాలేజీలో..

స్థానిక టిజెపిఎస్ కాలేజీలో కార్యక్రమానికి ప్రిన్సిపాల్ ఎ.బి.పి. మనోహర్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా 35వ డివిజన్ కార్పొరేటర్ ఇ.వరప్రసాద్, వాసవి విద్యానిధి కమిటీ సభ్యులు పి.పిచ్చయ్య, ఇండిపెండెంట్ డైరెక్టర్, మాగజాన్ డాక్, షిప్ బిల్డర్స్, ముంబై బి.మల్లికార్జునరావు హాజరయ్యారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ బానుమురళి, డాక్టర్. జెవి.సుధీర్‌కుమార్, పిజి ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.అనితాదేవి పాల్గొన్నారు.

కన్న స్కూల్లో..

స్థానిక ఆర్టీసీ కాలనీలోని కన్న హైస్కూల్లో ఉపాధ్యాయులను విద్యార్థులు ఘనంగా సత్కరించారు. స్కూల్ డైరెక్టర్ కన్న మాస్టారు మాట్లాడుతూ విద్యార్థుల ఉన్నతి కోసం ప్రతి ఉపాధ్యాయుడూ పాటుపడాలని, చదువుతోపాటు జీవితాన్ని నేర్పాలని సూచించారు.

డాక్టర్ కెఎల్‌పి పబ్లిక్ స్కూల్లో

స్థానిక జెకెసి కాలేజీ రోడ్డులోని డాక్టర్ కెఎల్‌పి పబ్లిక్ స్కూల్లో సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పాఠశాల సెక్రెటరీ - కరస్పాండెంట్ డాక్టర్ కె.కృష్ణప్రసాద్, ప్రిన్సిపాల్ వై.రథినిచౌదరి, ఏవో కె.వెంకట్‌రావు పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి.

ఆర్‌విఆర్ అండ్ జెసిలో..

ఆర్‌బిఆర్ జెసి కాలేజీలో ఐఎస్‌టిఇ చాప్టర్ ఆధ్వర్యంలో సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.

ముఖ్యఅతిథిగా కోట సచ్చిదానంద శాస్త్రి హాజరయ్యారు. అధ్యాపకులకు ఇంజినీరింగ్ కాలేజీ అధ్యక్షులు డాక్టర్ ఆర్.శ్రీనివాస్ శుభాకాంక్షలు తెలిపారు. సెక్రెటరీ కరస్పాండెంట్ ఆర్.గోపాలకృష్ణ, ట్రెజరర్ డాక్టర్ కె.కృష్ణప్రసాద్, ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రీనివాస్, అకడమిక్ - ఆర్‌డి డైరెక్టర్ డాక్టర్ కె.రవీంద్ర పాల్గొన్నారు.

సెయింట్ ఆన్స్‌లో

స్థానిక గోరంట్లలోని సెయింట్ ఆన్స మహిళా కళాశాలలో గురుపూజోత్సవం ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్, కరస్పాండెంట్ డాక్టర్ సి.ఫాతిమారాణి తొలుత డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థినులు అధ్యాపకుల్ని సత్కరించారు. విద్యార్థినుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

శ్రీ పూజిత స్కూల్లో

స్థానిక పట్టాభిపురం మెయిన్‌రోడ్డులోని శ్రీపూజిత స్కూల్‌లో సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి ప్రిన్సిపాల్ కె.పద్మావతి, ఉపాధ్యాయులు పూలమాలలేసి నివాళులర్పించారు. విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని ప్రిన్సిపాల్ అన్నారు. అనంతరం వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.

భాష్యం మెడెక్స్ ఆధ్వర్యంలో..

అమరావతి రోడ్డులోని బండ్లమూడి గార్డెన్స్‌లో భాష్యం మెడెక్స్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించగా డాక్టర్ వైఎస్ఆర్ హెల్త్ యూనివర్సిటీ వీసీ డాక్టర్ కె.బాబ్జి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. స్టేట్ టిబి ఆఫీసర్, జాయింట్ డైరెక్టర్ ట్యూబర్‌కోలసిస్ అండ్ స్టేట్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ టి.రమేష్, టుబాకో బోర్డు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎ.శ్రీధర్‌బాబు, భాష్యం విద్యాసంస్థల చైర్మన్ రామకృష్ణ, వైస్ చైర్మన్ హనుమంతరావు తదితరులు సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలేశారు. అనంతరం గురువులను విద్యార్థులు సత్కరించారు. భాష్యం మెడెక్స్ ప్రిన్సిపాల్ హరిబాబు, భాష్యం విద్యాసంస్థల ముఖ్య సలహాదారు మైఖేల్, భాష్యం ఐఐటి ప్రోగ్రామర్ ఆనంద్‌కుమార్, అధ్యాపకులు పాల్గొన్నారు.

హిందూ ఫార్మసీలో..

స్థానిక అమరావతి రోడ్డులోని హిందూ ఫార్మసీ కాలేజీలో చైర్మన్ జూపూడి రంగరాజు అధ్యక్షతన వేడుకలు నిర్వహించారు. అమరావతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ చీఫ్ న్యూరాలజిస్ట్ డాక్టర్ రామ్‌తారక్‌నాథ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కళాశాల హానరరి చైర్మన్ డాక్టర్ మన్నవ రాధాకష్ణమూర్తి, కార్యదర్శి డాక్టర్ ఎస్.మధుసూదనరావు, ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.వి.నాగభూషణం మాట్లాడారు. కమిటీ సభ్యులు ఎస్.వి.ఎస్. లక్ష్మి నారాయణ, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కె.రవికుమార్, ఫార్మా.డి డైరెక్టర్ డాక్టర్ పి.సీతారామయ్య, హిందూ పి.జి.కళాశాల ప్రిన్సిపల్ ఎస్.వి.రమణ పాల్గొన్నారు.

వివా, వివిఐటిలో

ప్రజాశక్తి - తెనాలి : వాసిరెడ్డి వెంకటాద్రి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల, వివా స్కూల్ నంబూరులో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఖరగ్పూర్ ఐఐటీ విశ్రాంత ప్రొఫెసర్ డాక్టర్ కె విజయ్ కుమార్, కోరుకొండ సైనిక్ స్కూల్ విశ్రాంత ఉపాధ్యాయులు డి. వేణుగోపాల్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కతిక ప్రదర్శనలు చేశారు. కార్యక్రమంలో వివిఐటి చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్, ప్రిన్సిపల్ డాక్టర్ వై మల్లికార్జునరెడ్డి, వివా ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్ సరళ, డైరెక్టర్ కె శ్రీనివాసరావు, పాల్గొన్నారు.

ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో టీచర్స్ డే

ప్రజాశక్తి-మంగళగిరి : ఉపాధ్యాయ దినోత్సవం సంధర్భంగా భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో మంగళవారం వివిధ విద్యాసంస్థల్లో విద్యార్థులకు విద్యను భోధిస్తున్న ఉపాధ్యాయులకు, అధ్యాపకులకు గ్రీటింగ్స్ ఇచ్చి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్య క్రమంలో పట్టణ కార్యదర్శి పి. మున్నా , అధ్యక్షులు కె. రవితేజ పాల్గొన్నారు.

పెదనందిపాడులో

ప్రజాశక్తి-పెదనందిపాడు రూరల్

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెదనందిపాడులో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వివిధ స్కూల్స్, కాలేజీలు ఉపాధ్యాయులకు లెక్చరర్‌లకు గ్రీటింగ్ కార్డు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి ఏ యశ్వంత్ నాయకులు అర్జున్ సంతోష్ మాధవ్ యేసు రత్నం తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిపిఎం నాయకులు డి వెంకటరెడ్డి

విద్యార్థులు సత్ప్రవర్తనతో మెలగాలి

వడ్డేశ్వరం జడ్పీ హైస్కూల్లో ఘనంగా ఉపాధ్యాయుల దినోత్సవం

ప్రజాశక్తి- తాడేపల్లి రూరల్

విద్యార్థులు చిన్నతనం నుండి సత్ప్రవర్తనతో మెలగాలని, సామాజ దృక్పథం అలవర్చుకోవాలని సిపిఎం తాడేపల్లి మండల కార్యదర్శి దొంతి రెడ్డి వెంకటరెడ్డి అన్నారు. మంగళవారం ఎంటిఎం సిపరిధిలోని వడ్డేశ్వరం జిల్లా పరిషత్ హై స్కూల్‌లో ఉపాధ్యాయుల దినోత్సవం ఘనంగా జరిగింది. పాఠశాల ఆవరణలో ఉన్న ఇంటర్ విద్యార్థినిలు హైస్కూల్ ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపి, కేక్ ను కట్ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి సుబ్బారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు దొంతిరెడ్డివెంకటరెడ్డి ప్రసంగించారు. ముందుగా సర్వేపల్లి రాధాకష్ణ చిత్రపటానికి ఉపాధ్యాయుల పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కాకుమాను జోజప్ప, రామచంద్ర రాజు, రామచంద్రారెడ్డి, వెంకటేశ్వరరావు, తదితర ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆశ కార్యకర్తలపై దమనకాండను ఆపాలి

ప్రజాశక్తి-తాడేపల్లి

హర్యానా ప్రభుత్వం ఆ రాష్ట్రంలో ఆశ కార్యకర్తలపై జరుపుతున్న దమనకాండను నిలుపుదల చేయాలని తాడేపల్లిలో ఆశ వర్కర్లు నిరసన తెలిపారు. ఆశ వర్కర్ల పోరాటానికి మద్దతుగా మంగళవారం తాడేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ఆశ వర్కర్లు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆశ వర్కర్ల యూనియన్ మండల గౌరవాధ్యక్షులు వేముల దుర్గారావు మాట్లాడుతూ హర్యానాలో సమ్మె చేస్తున్న ఆశ వర్కర్లపై అక్కడి రాష్ట్ర ప్రభుత్వం తీవ్రమైన నిర్బంధాన్ని ప్రయోగించడాన్ని ఖండించారు. సమస్య పరిష్కరించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం నిర్బంధాన్ని ఆపి న్యాయమైన వారి సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కె.లక్ష్మి, శ్యామల, వి.రేణుక, లక్ష్మి, సుగుణ, విక్టోరియా, రాజ్యలక్ష్మి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

'అరుణోదయం'పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి - వినుకొండ

నియోజకవర్గంలోని శావల్యాపురం మండలం వేల్పూర్ గ్రామ వాస్తవ్యులు రచయిత గోడపాటి అప్పారావు జీవిత చరిత్ర అరుణోదయం పుస్తకావిష్కరణ కార్యక్రమాన్ని స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయంలో సోమవారం రాత్రి నిర్వహించినట్లు యుటిఎఫ్ సీనియర్ నాయకులు అప్ప రాజు నాగేశ్వరరావు ఓ ప్రకటనలో తెలిపారు. అప్ప రాజు నాగేశ్వరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కృష్ణ, గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీ కే ఎస్ లక్ష్మణరావు ముఖ్యఅతిథిగా పాల్గొని పుస్తకావిష్కరణ చేశారు. ఒక పేద ప్రైవేట్ మాస్టారు 1985 నుండి దాదాపు 25 సంవత్సరాలు పాటు కొండాయపాలెం, వేల్పూరు గ్రామంలో కొన్ని వందల మంది గ్రామీణ విద్యార్థుల ను తీర్చిదిద్దటం, అదేవిధంగా సామాజిక స్పహల్లో సిఐటియు రైతు సంఘాలలో సిపిఐ (ఎం) పార్టీ కార్యవర్గ సభ్యులుగా సమస్యలపై పోరాడిన విధానాలు గురించి ఈ పుస్తకంలో వివరించారు. ఈ తరం ఉపాధ్యాయులు తప్పక చదవాల్సిన పుస్తకం అని సభను ఉద్దేశించి ప్రసంగించారు. ఇంకా ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా నాయకులు ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ అప్పారావు మాస్టారు నిబద్ధతతో విద్యార్థులకు క్రమశిక్షణతో నిండిన విద్యను అందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో వేల్పూరు గ్రామ పెద్దలు, నాయకులు, తల్లి దండ్రులు తదితరులు ప్రసంగించారు. అనంతరం వారికి అభినందనలు తెలియజేశారు. హనుమంత రెడ్డి, బంకూరి వెంకటేశ్వర్లు, జి విజయ్ కుమార్, వెంపటి రామారావు గంట ఆంజనేయులు బోడపాటి ఈశ్వరరావు, శివప్రసాద్, బోడపాటి వెంకటరాయుడు, జనవిజ్ఞాన వేదిక పల్నాడు కమిటీ చెంద్రపాటి చలపతిరావు తదితరులు పాల్గొని అప్పారావును ఘనంగా సత్కరించారు.

బహిరంగ సభను జయప్రదం చేయండి

ప్రజాశక్తి - వినుకొండ

నవంబర్ 5 విజయవాడ పట్టణంలో జరగబోయే రాష్ట్ర వ్యాప్త ప్రైవేట్ ఎలక్ట్రిషియన్ బహిరంగ సభను జయప్రదం చేయాలని రాష్ట్ర వ్యాప్త పర్యటనలో భాగంగా వినుకొండకు విచ్చేసిన ప్రైవేట్ ఎలక్ట్రిషన్ యూనియన్ నాయకులు, యూనియన్ రాష్ట్ర నాయకులు కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై రాష్ట్ర వ్యాప్తంగా తిరిగి కార్మికుల సమస్యలు అడిగి తెలుసుకుంటున్నా మని చెప్పారు. వారికి ప్రభుత్వం ద్వారా రావాల్సిన ఆర్థిక సహ కారంపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి తక్షణమే పరిష్కరించేలా చర్యలు చేపడతామని చెప్పారు. అదేవిధంగా నవంబర్ 5 జరగబో యే రాష్ట్ర వ్యాప్త ప్రైవేట్ ఎలక్ట్రిషన్ కార్మికుల బహిరంగ సభలో తీర్మానించి ప్రభుత్వం దష్టికి తీసుకు వెళ్తామని తెలియజేశారు,వినుకొండ ప్రైవేట్ ఎలక్ట్రిషన్ యూనియన్ నాయకుడు షేక్ బాజీ మాట్లాడుతూ వినుకొండ పట్టణం లోని ప్రైవేట్ ఎలక్ట్రిషియన్ కార్మికుల కోసం తనతోపాటు రాష్ట్ర నాయకులు అన్ని విధాలుగా అండగా నిలవాలని తెలియజేశారు,యాత్ర చేపట్టిన రాష్ట్ర యూనియన్ నాయకులకు తన పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని హామీ ఇచ్చారు.

ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

విద్యార్థులకు వైజ్ఞానిక పరిశోధన అవసరమని బృందా న్యూరో కేర్ సెంటర్ న్యూరో చీఫ్ సర్జన్ డాక్టర్ భవనం హనుమ శ్రీనివాస రెడ్డి అన్నారు. నరసరావుపేట మండలం లోని పెట్లూరివారిపాలెంలోని ఏ.ఎం.రెడ్డి విద్యాసంస్థలో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ముఖాముఖి మాటాడారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.భార్గవ్ భూషణ్ రావు,డీన్ ఆఫ్ అకాడమిక్స్ డాక్టర్ ఎం.ఎల్ సురేఖ,అధ్యాపకులు అద్యాపాకేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు. నరసరావుపేట మండలంలోని జొన్నలగడ్డ గ్రామ పరిధిలో తిరుమల ఇంజనీరింగ్ కళాశాలలో గురుపూజోత్సవ దినోత్సవ వేడుకలు నిర్వ హించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వైవి నారాయణ మాట్లాడుతూ గురువు ప్రతి ఒక్కరి జీవితంలో అజ్ఞానమనే అంధకారాన్ని పారద్రోలి విజ్ఞానమనే వెలుగులు పూయిస్తా డన్నారు. అనంతరం కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ రావెల సత్యనారాయణ మాట్లాడారు. అనంతరం కేకు కట్ చేసి కళాశాల అధ్యాపకులను ఘనంగా సత్కరించారు. **వినుకొండ:** పట్టణంలోని తిమ్మాయపాలెం రోడ్డు 3 వార్డు స్కూల్లో ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. స్కూలు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించుకున్నారు. ఈ సందర్భంగా తంగేళ్ల పల్లి చంద్రశేఖర్ అనే వికలాంగునికి

సత్తెనపల్లినోని జె డ్పీహెచ్ గర్ల్స్ హైస్కూల్లో ఉపాధ్యాయురాలుకి సన్మానం చేస్తున్న చిత్రం

వీల్ చైర్ అందజేశారు. కార్యక్రమంలో రెడ్ క్రాస్ చైర్మన్ బెల్లంకొండ ప్రసాద్,స్కూల్ ఇంఛార్జి హెడ్ మాస్టర్ శివ నాగరాజు, ఉపాధ్యాయులు భాగవతల రవికుమార్, రిటైర్డ్ హెడ్మాస్టర్ భవనాశీ సాంబశివరావు, పత్తిపాటి నాగ చారి, భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.స్థానిక నిర్మల ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకున్నారు. భరతనాట్యం, నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో స్కూల్ మేనేజ్మెంట్ సిస్టర్స్ , సిస్టర్. హెచ్ఎం చిన్ని , సిస్టర్ క్యాస్పర్, కరస్పాండెంట్ సిస్టర్ దేనిస్, సిస్టర్ వెలిసి పాల్గొన్నారు. స్థానిక నరసరావుపేట రోడ్డులోని గీతమ్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో గురుపూజోత్సవ వేడుకలు ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గీతమ్స్ విద్యాసంస్థల కరస్పాండెంట్ మాలపాటి కోటిరెడ్డి హాజ రయ్యారు.కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ శుభ విక్టో రియా పాల్గొన్నారు. **సత్తెనపల్లి:** స్థానిక జడ్.పి.హెచ్ గర్ల్స్ హైస్కూల్లో గురుపూజోత్సవ వేడుకలు మంగళ వారం ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు మాధవి లత, సత్యవతి, షేక్ మన్ షాద్, విజయ్ కమల ఏసు మణి, పాఠశాల విద్యా ర్థినులు తదితరులు పాల్గొన్నారు. **సత్తెనపల్లి టౌన్:** స్థానిక పరివర్తన

వినుకొండలోని విగీతమ్స్ లో నిర్వహిస్తున్న ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

ఆశ్రమ పాఠశాలలో గురుపూజోత్సవ వేడుకలు నిర్వ హించారు. జై భీం భారత్ పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షులు, న్యాయవాది జొన్నలగడ్డ విజయ్ కుమార్ పాల్గొన్నారు. . ఈ సందర్భంగా రాష్ట్ర ఉత్తమ అవార్డు గ్రహీత, విశ్రాంతి ఉపాధ్యాయులు కె.బి.ఆ ర్.జె ప్రసాద్ , డిమల్లేశ్వరరావు , కొండవీటి అంతయ్య , షేక్ మహబూబ్ సుభాని , ఏకుల మేరీ , సొంగ కుసుమ ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. **క్రోసూరు:** స్థానిక సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ మేరీ రజిత, సిస్టర్ లిల్లీ ,ఉపాధ్యాయులు విజయ్ కుమార్, బురాన్, పద్మ మొదలైన పాల్గొన్నారు. **పెదకూరపాడు:** మండలంలో గురుపూజోత్స వాన్ని మంగళవారం పెదకూరపాడు,గారపాడు,తాళ్లూరు లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, శ్రీ వివేకానంద విద్యానికేతన్, సెయింట్ ఆన్స్ హైస్కూల్లో ఘనంగా నిర్వ హించారు. ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాకాని వెంకటరమణ, శివ నాగేశ్వరరావు, శ్రీనివాస్ రెడ్డి, శిరీష, జ్యోతి పాల్గొన్నారు. **యడ్లపాడు:** యడ్లపాడు శాఖ గ్రంథాలయంలో సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. **విజయపురిసౌత్ :** మాచర్ల మండలంలోని విజయపురి సౌత్ లోని క్యాంపు 1 పాఠశాలలో ఉపాధ్యాయుల దినోత్స వం పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి. వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల దినోత్సవం ఘనంగా నిర్వ హించారు. గతంలో ఈ పాఠశాలలో ప్రధానోపాధ్యా యులుగా చేసిన మల్లికార్జున రావును ముఖ్యఅతిథిగా ఆహ్వానించి సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం.దస్రూ, కే.అర్జునరావు, పి. వెంకటేశ్వర్లు, సువార్తమ్మ కే. జ్యోతిర్మయి, జీ.సుమలత, అంగన్వాడీ టీచర్ మాధవి అలాగే విద్యార్థినీ.విద్యార్థులు పాల్గొన్నారు. **అమరావతి:** మండల కేంద్రమైన అమరావతిలోని శ్రీసరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. శ్రీ సరస్వతీ శిశుమందిర్ పాఠశాల ఆచార్యులకు అమరావతి ఆలయ కార్య నిర్వహణ అధికారి వేమూరి గోపి విశ్వనాథ శర్మ నూతన వస్త్రాలను బహుకరించారు. పాఠశాల అధ్యక్షులు శనగవరపు రామ్మోహన్ శర్మ డాక్టర్ సర్వేపల్లి రాధాకష్ణన జీవిత విశేషాలను విద్యార్థులకు తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల నిర్వాహకులు పులిపాటి వెంకట పవన్ కుమార్, గోళ్ళమూడి సుధీర్, శనగవరపు రామ్మోహన్ శర్మ, చెన్న నరసింహారావు వారణాసి వెంకటేశ్వర శర్మ, గాజుల నరేంద్ర ప్రధానోపాధ్యాయులు కోలా వెంకటేశ్వర రావు పాల్గొన్నారు. **పెదకూరపాడు:** స్థానిక శ్రీ చైతన్య స్కూల్లో ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. పెదకూర పాడు నియోజకవర్గంలోని ఐదు మండలాల నుంచి ఒక్కొక్క మండలం నుంచి నలుగురు చొప్పున ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులకు సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నంబూరు శంకరరావు,ఎంపీపీ మీరయ్య, పాఠశాల నిర్వాహకులు రాము, కవిత, మండల విద్యాశాఖ అధికారి ప్రసాదరావు, పార్టీ నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **చిలకలూరిపేట:** మండ లంలోని బొప్పుడిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవంలో ఎంపీడీవో శ్రీని వాసరావు పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వరు పాల్గొన్నారు.

అధ్యాపకులకు శుభాకాంక్షలు తెలుపుతున్న కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ రావెల సత్యనారాయణ, ప్రిన్సిపల్ వైవి నారాయణ

బాల్య వివాహాలను నిర్మూలించండి

ప్రజాశక్తి - అమరావతి

మండల కేంద్రమైన అమరావతి లోని గుడ్ షెఫర్డ్ కాన్వెంట్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం అమరావతి మీటింగ్ హాల్లో మహిళలకు బాల్యవిహాలపై బాలల హక్కులపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిస్టర్ విన్నారాసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సంస్థ కోఆర్డినేటర్ లక్ష్మణ్ అధ్యక్షత వహించడం జరిగింది.ఈ సందర్భంగా బత్తుల బాబు మాట్లాడుతూ బాలల హక్కుల గురించి మరియు చైల్డ్ లైన్ 1098 గురించి వివరించారు . రక్షణ సంరక్షణ అవసరమైన పిల్లలకి 24 గంటలు సహాయపడే ఉచిత టెలిఫోన్ నెంబర్ 10 9 8 కి ఫోన్ చేయవచ్చు అని వివరించారు. సంస్థ సుపీరియర్ సిస్టర్ విన్నరసి మాట్లాడుతూ బాల్య వివాహాలు చేయటం చట్టం ప్రకారం నేరం ఆడపిల్లలను వాళ్ళ కాళ్ళ మీద వాళ్లు నిలబడే దాకా చదివించి ప్రయోజకులను చేయటం తల్లిదండ్రుల బాధ్యత అన్నారు. అదేవిధంగా ప్రభుత్వం అన్ని విధాలుగా చదువుకోవడానికి అవకాశాలు కల్పిస్తుంది దాన్ని

తల్లిదండ్రుల సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మరియు ఆడపిల్లల కోసం ప్రత్యేకంగా స్పోకెన్ ఇంగ్లీష్ ,కంప్యూటర్ స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలను మా సంస్థ నిర్వహిస్తుంది. మీ పిల్లల్ని ఈ కోర్స్ లో జాయిన్ చేసి వారిని ఉద్యోగం చేసే విధంగా చూడాలన్నారు. సంస్థ సిబ్బంది లక్ష్మణు మాట్లాడుతూ చిన్న వయసులో పెళ్లిళ్లు చేయడం వలన అనేక అనర్థాలు ఉన్నాయన్నారు. అమ్మాయికి 19సంవత్సరాలు నిండిన తర్వాత అబ్బాయికి సంవత్సరం నిండిన తర్వాత వివాహం చేయాలన్నారు.

నిబంధనలకు విరుద్ధంగా ఓట్ల తొలగింపు

ప్రజాశక్తి పెదకూరపాడు

ఓటమి భయంతోనే అక్రమంగా ఓట్లు తొలగిస్తున్నారని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి పెదకూరపాడు మండల అధ్యక్షులు అర్తిమళ్ళ రమేష్ ధ్వజమైత్తారు. అమరావతి మండలం అత్తలూరు గ్రామంలో ఉపాధి పనుల కోసం పట్టణాలకు వెళ్లిన టిడిపి సానుభూతి పరులైన 30 మంది వడ్డెర కులస్తుల ఓట్లు తొలగించడం పై మంగళవారం పెదకూరపాడు తహసిల్దార్ కార్యాలయంలో ఎన్నికల నమోదు అధికారి రామచంద్రరావుని కలిసి అక్రమంగా ఓట్లు తొలగించిన సిబ్బందిపై చర్యలు చేపట్టాలని ఫిర్యాదు చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ప్రజల వివరాల సేకరించి తమకు ఓట్లు వేయరు అనుకున్న వారు ఓట్లను అకారణంగా తొలగిస్తున్నారని ఆరోపించారు. తెదేపా సానుభూతిపరులు కార్యకర్తల ఓట్లు తొలగింపు దొంగ ఓట్ల సష్టి యదేచ్ఛగా సాగుతుందన్నారు. వాలంటీర్ల ద్వారా సేకరించిన సమాచారం మొత్తం జగన్ ప్రభుత్వం ప్రైవేటు ఏజెన్సీలకు వాటి ద్వారా ఈ ప్యాక్ కు చేరవేసిందన్నారు.కచ్చితంగా ఓట్లు వేస్తారు అనుకున్నచోట్ల అడ్డగోలుగా ఓట్లు తొలగిస్తున్నారని, పెద్ద ఎత్తున బోగస్ ఓట్లు సష్టిస్తున్నారని ఆరోపించారు.

ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ 136 వ జయంతి సందర్భంగా తఉపాధ్యాయ దినోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య పట్టేటి రాజశేఖర్ మాట్లాడుతూ ఉపా ధ్యాయులు నిరంతరం విద్యార్థిగా నే ఎప్పుడూ అధ్యయనం, సాధన , పరిశోధన కొనసాగించే తత్వం కలిగి నిరంతర కృషి చేయాలని, విద్యార్థులకు ఉపాధ్యాయుడు ఆదర్శంగా ఉండాలని అన్నారు. పరిశోధనాత్మక విద్య నిరంతరం కొనసాగాలని, అధ్యయనాలు, పరిశోధనలు సమాజానికి ఎంతో అవసరమని సూచించారు.రెక్టార్ ఆచార్య వరప్రసాద్ మూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య బి. కరుణ, ఎన్‌యుటిఎ అధ్యక్షుడు ఆచార్య బట్టు నాగరాజు మాట్లాడారు. ఆచార్య గంగాధర్ ఆచార్య స్వరూపరాణి, ఆచార్య ఇ.శ్రీనివాస్‌రెడ్డి, ఆచార్య సిద్దయ్య గౌరవ అతిథులుగా పాల్గొన్నారు. విశ్వవిద్యాలయ వివిధ కళాశాలల ప్రాచార్యులు, వివిధ విభాగాల ఆచార్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భారతీయ విద్యార్థి ఫౌండేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. యూనివర్సిటీలోని డిపార్ట్మెంట్ల అధ్యాపకులకు గ్రీటింగ్ కార్డులు ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ యూనివర్సిటీ అధ్యక్ష కార్యదర్శులు సంతోష్, ఆదిశేషు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న నూతన జాతీయ విద్యా విధానం 2020 వల్ల భవిష్యత్తులో ఉపాధ్యాయులు ఉండే వాళ్ళని చరిత్రలో చెప్పుకునే రోజులు రాబోతున్నాయని విమర్శించారు ఎన్ఈపి వ్యతిరేకిస్తేనే భవిష్యత్తులో ఉపాధ్యాయ వృత్తి ఉంటుందని లేకపోతే కనుమరుగైపోయే ప్రమాదం ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ

గ్రీటింగ్ కార్డు ఇచ్చి శుభాకాంక్షలు చెబుతున్న ఎఎన్‌యు ఎస్ఎఫ్ఐ నాయకులు

ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు ప్రవీణ్ ఎస్ఎఫ్ఐ నాయకులు వందన, సిరి ,భాగ్య ,శ్యామ్ పాల్గొన్నారు. **గుంటూరు:** స్థానిక ఓల్డ్ క్లబ్ రోడ్డులోని 'మేడ్' రాష్ట్ర కార్యాలయంలో దళిత ఉపాధ్యాయ దినోత్సవం నిర్వ హించారు. డాబి అర్ అంబేద్కర్ జ్యోతిరావు పూలే, సావిత్రి భాయి పూలే చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎం.దేవపాల్, డాక్టర్ సిహెచ్. వెంకటేశ్వరరావు, కె.కిషోర్, పి.చిన్నయేసు, పి.కమలయ్య, ఎ.పెంచలయ్య, ఎన్.నాగరాజు పాల్గొన్నారు. **మంగళగిరి:** సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి, మదర్ థెరిస్సా వర్ధంతి సందర్భంగా స్థానిక వైసిపీ కార్యాలయంలో వారి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి, ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి, వైసిపి నాయకులు మునగాల మల్లేశ్వరరావు, ఎండి ఫిరోజ్, ఎం సుధారాణి, కె.ఉదయ భాస్కర్ పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం, విజయ హెల్త్ కేర్ ట్రస్ట్, ప్రపంచ మానవ హక్కుల సమితి సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం మంగళగిరి రత్నాల చెరువులోని బి.ఎస్.ఆర్ మున్సిపల్ హైస్కూల్ వేడుకలు జరిగాయి. సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గుంటూరు జిల్లా అధ్య క్షులు పారేపల్లి మహేష్, అన్నం నాగబాబు,కాగితాల స్వాతి గౌడ్, తిరువీధుల కిరణ్, మంద్రు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. **తాడేపల్లి రూరల్:** కెఎల్ డీమ్డ్ యూనివర్శిటీలో ఫార్మసి కళాశాల ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఫార్మసి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.చక్రవర్తి మాట్లాడారు. కార్యక్రమంలో వర్శిటీ వైస్ ఛాన్సెలర్ జి. పార్ధ సారధి వర్మ, ప్రో వైస్ ఛాన్సెలర్లు డాక్టర్ ఎ వి ఎస్ ప్రసాద్ పాల్గొన్నారు. **చేబ్రోలు:** స్థానిక ప్రెసిడెన్సీ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించినట్లు డైరెక్టర్ బన్ బాబు వాసిరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఆశాలత వాసిరెడ్డి పాల్గొన్నారు. **తెనాలి:**స్థానిక ఐతానగర్ ఎన్ఎస్ఎస్ఎం హైస్కూల్‌లో ఇన్‌చార్జి ప్రిన్సిపల్ పిల్లి రాజ్‌కిషోర్ ఆధ్వ ర్యంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులు ఆంజనేయశర్మ, బి.ప్రకాశరావు, హరనాథ్, సునీతలను పాఠశాల ఉపాధ్యాయ బృందం సత్కరించింది. కార్యక్రమంలో పిఎంసి చైర్మన్ ఎం.రాజు, విద్యార్థులు పాల్గొన్నారు. తెనాలిలోని రావి సాంబయ్య మున్సిపల్ ఉన్నత పాఠశాలలో పాఠశాల పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం ఆ సంఘం కన్వీనర్ టి.శివశంకరరావు అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా ప్రధానోపాధ్యాయిని షేక్ మౌలాబి పాల్గొన్నారు. కార్యక్రమంలో సిహెచ్ భానుప్రసాద్, కె.శ్రీనివాసరావు, కెకె శ్రీను, ఎన్ఆర్‌కె శర్మ,

తెనాలిలోని పెన్షనర్స్ అసోసియేషన్ హాల్‌లో సన్మానం పొందిన విశ్రాంత ఉపాధ్యాయులు

ఎం.రమణయ్య, పి.నరేంద్ర, అడపా సంపత్‌రాయుడు పాల్గొన్నారు. స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ తెనాలి శాఖ, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తెనాలి శాఖ సంయుక్త ఆధ్వర్యంలో విశ్రాంత ఉపాధ్యాయు లను ఘనంగా సత్కరించారు. స్థానిక కొత్తపేటలోని పెన్షనర్స్ అసోసి యేషన్ హాల్‌లో అసోసియేషన్ అధ్యక్షులు మాచిరాజు రామకృష్ణమూర్తి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సయ్యద్ ఖలేదా నశీం, డిఎస్పీ బి.జనార్ధనరావు, మండల విద్యాధికారి మేకల లక్ష్మినారాయణ, రెడ్‌క్రాస్ కార్యదర్శి ఎం.భానుమతి, అసోసియేషన్ గౌరవాధ్యక్షుల ఎం.సత్య సాగర్ ప్రసంగించారు. అనంతరం 50 మంది విశ్రాంత ఉపాధ్యాయులను సత్కరించారు. కార్యక్రమంలో అసో సియేషన్ కార్యదర్శి బొమ్మదేవర వెంకటేశ్వరరావు, డాక్టర్ పవని ప్రియాంక, హజ్గర్ ఆలీ, పి. రవికుమార్, జె.గరటయ్య, డివిఎల్ సోమయ్యశాస్త్రి పాల్గొన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ తెనాలి స్నేహ ఆధ్వర్యంలో మంగళవారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు కాకరపర్తి సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో మారీసుపేట స్పెషల్‌మున్సిపల్ ఎలిమెంటరీ పాఠశాల (ఉర్దూ) ప్రధానోపోధ్యాయులు షేక్ అహ్మద్ హుస్సేన్‌ను క్లబ్ తరపున సత్కరించారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు ఎస్.రాంబాబు, సభ్యులు పాల్గొన్నారు. తెనాలిలోని గంగానమ్మపేట టిఎస్ఆర్ఎం హైస్కూల్‌లో ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు డివిఆర్ ప్రసాద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ సాయి హరే రామ్, న్యాయవాది టి. నాగార్జున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇటీవల రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయినిగా ఎన్నికైన సోషల్ స్టడీస్ స్కూల్ అసిస్టెంట్ ఎ.జ్యోతి, ప్రధానోపాధ్యాయులు డివిఆర్ ప్రసాద్ ను సత్కరించారు.

మంగళగిరి రూరల్: ఏపీ ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయంలో గురుపూజోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. రాష్ట్ర ముఖ్యమంత్రి పూర్వ ఐటీ సలహాదారు, ఇస్రో సీనియర్ శాస్త్రవేత్త జేఏ చౌదరి ముఖ్య అతిథిగా హాజరై ప్రొఫెసర్లు, విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్యమనోజకుమార్ అరోరా మాట్లాడుతూ, ఈ ఏడాది నుంచి ఏటా ఐదుగురు ప్రొఫెసర్లకు అవుట్ స్టాండింగ్ టీచర్స్ అవార్డులు అంద

ఎఎన్‌యులో సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న వైస్‌చాన్స్‌లర్ తదితరులు

జేయనున్నామని ప్రకటించారు. శాస్త్రవేత్తగా, పారిశ్రామికవేత్తగా విశేషమైన సేవలందిస్తోన్న జేఏ చౌదరిని వేదికపై ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు. అనంతరం ప్రొఫెసర్ వీఎస్ రావు ఫౌండేషన్ ద్వారా హెచ్ పీ తివారీ బెస్ట్ ఫ్యాకల్టీ అవార్డును ఎస్ఆర్ఎం వర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ కార్తీక్ రాజేంద్రన్ కు అందజేశారు. ఈ అవార్డు కింద రూ.50 వేల నగదు, ప్రశంసా పత్రం, జ్ఞాపికను ప్రదానం చేశారు.ఈ సందర్భంగా యూనివర్సిటీ యాజమాన్యం ఐదుగురు ప్రొఫెసర్లకు అవుట్ స్టాండింగ్ టీచర్స్ అవార్డులను ప్రదానం చేసింది. ప్రొఫెసర్ రంజిత్ తాపా , వీఎం మణికందన్, డాక్టర్ జితేంద్రకుమార్ దాస్, డాక్టర్ ఎండూరి మురళీకష్ణ, డాక్టర్ స్రబానీబసులు ఈ అవార్డులను అందుకున్నారు. అనంతరం ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో ఐదేళ్ల సర్వీస్ పూర్తి చేసుకున్న 17 మంది ప్రొఫెసర్లకు సేవా పురస్కారాలను ప్రదానం చేశారు. **తాడేపల్లి:** సమాజంలో ఉపాధ్యాయ వృత్తి అత్యంత ఉత్తమమైనదని పలువురు వక్తలు పేర్కొన్నారు. తాడేపల్లి పట్టణం, మండలంలోని వివిధ గ్రామాల్లో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని రోటరీ క్లబ్ ఆఫ్ తాడేపల్లి ఘనంగా నిర్వహించింది. పిడిజి గవర్నర్ ఆళ్ల రాజశేఖరరెడ్డి, పోలియో ఫ్రైండ్ కమిటీ హెచ్ఇఇ చైర్మన్ వెంకటరత్నం, ఎంఇఒలు నాగేశ్వరరావు, సమతాకుమారి, ప్రధానోపాధ్యాయులు

ఉపాధ్యాయులకు సన్మానించిన రోటరీ క్లబ్ ఆఫ్ తాడేపల్లి

బి.తాతిరెడ్డి, రోటరీ క్లబ్ ఆఫ్ తాడేపల్లి ప్రెసిడెంట్ కిరణ్‌కుమార్ పరుచూరి, సెక్రటరీ సిహెచ్.ఓబుల్‌రెడ్డి, మెంబర్ షిప్ కమిటీ చైర్మన్ అనిల్ చక్రవర్తి, మంగళగిరి తాడేపల్లి బాలోత్సవం కోశాధికారి గాదె సుబ్బారెడ్డి ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ తరగతి గదుల్లోనే దేశ భవిష్యత్తు నిర్మాణం జరుగుతుందన్నారు. విభిన్న మతాలు, కులాలు ఉన్న సమాజంలో తారతమ్యాలు విడిచి అందరూ బాగుండాలని కోరారు. ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న అని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అనురాధ, ఎ.కృష్ణమూర్తి, వై.ప్రసాద్, ఎస్‌కె అన్వర్, శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గురుపూజోత్సవము సందర్భంగా గుంటూరు జిల్లాలోని ఉత్తమ ఉపాధ్యాయులకు గుంటూరు బృందావన్ గార్డెన్స్‌లోని వైసిపి ప్రాంతీయ కార్యాలయంలో పలువురు ఉపాధ్యాయులకు ఘన సన్మానం జరిగింది. మాజీ మంత్రి డొక్కా మాణిక్య వర ప్రసాద్ అధ్యక్షతన జరిగిన సన్మాన సభలో ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బాబుప్రసాద్

ఉపాధి కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే

ప్రజాశక్తి-తెనాలి

నిరుద్యోగం, అరకొర ఉపాది రెండూ దేశానికి ప్రమాదమని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చెప్పారని, ప్రస్తుతం దేశంలో అదే పరిస్థితి నెలకొందని సిపిఎం పట్టణ కార్యదర్శి కె.బాబుప్రసాద్ ఆందోళన వ్యక్తం చేశారు. స్థానిక చెంచుపేట ప్రజాసంఘాల కార్యాలయంలో మంగళవారం సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో 'నిరుద్యోగం-దేశంపై దాని ప్రభావం' అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. బాబుప్రసాద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంతగం ప్రకారం ప్రతి పౌరునికి ఉపాది కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనన్నారు. దేశవ్యాపితంగా గత నెల 30 నుంచి మంగళవారం వరకూ జరిగిన సిపిఎం సమరభేరిలో భాగంగా నిరుద్యోగ తీవ్రతపై సమావేశం నిర్వహించామన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు కిరణ్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా 9.82లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నా, తొమ్మిదేళ్ళ పాలనలో నిరుద్యోగులకు కేంద్ర ప్రభుత్వం ఉపాది కల్పించలేకపోయిందన్నారు. ప్రతి ఏటా రెండు కోట్ల మందికి ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పిన మోదీ విఫలమయ్యారన్నారు. డివైఎఫ్ఐ నాయకులు కె.కృష్ణకాంత్ మాట్లాడుతూ రాష్ట్రంలో 2.36లక్షల ఉద్యోగాలు కాళీగా ఉన్నా, జాబ్ క్యాలం డర్ విడుదల చేసి కూడా రాష్ట్ర ప్రభుత్వం వాటిని భర్తీ చేయలేదని విమర్శించారు. సమావేశంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ములకా శివసాంబిరెడ్డి, సిఐటియూ నాయకులు షేక్ హుస్సేన్‌వలి, ఎన్.రాజ్యలక్ష్మి, ఎస్ఎఫ్ఐ నాయకులు ఉదయ్ ఈశ్వర్, కె,సుభాష్, కె.యోగేంద్రరెడ్డి, ఎం.గిరిధర్, వి.విఘ్నేష్, బి.మల్లిఖార్జున, సిహెచ్ సుహేబ్, ఎం.సంతోష్, ఎస్ సాయిబాలాజి పాల్గొన్నారు.

పేరేచర్ల పంచాయతి కార్మికుల సమ్మె నోటీసు

ప్రజాశక్తి-మేడికొండూరు

మండలంలోని పేరేచర్ల గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు సెప్టెంబర్ 15వ తేదీ లోగా పరిష్కారం చేయనట్లయితే సెప్టెంబర్ 16వ తేదీ నుండి సమ్మెతో సహా అన్ని రకాల పోరాటాలకు సిద్ధం అవుతామని పేరేచర్ల గ్రామపంచాయతి కార్యదర్శికి ఏపీ గ్రామపంచాయతి ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు సమ్మె నోటీసు ఇచ్చారు. ఈ సందర్భంగా పేరేచర్ల గ్రామపంచాయతి కార్యాలయం ఎదుట జరిగిన ధర్నాను ఉద్దేశించి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వై.నేతాజీ మాట్లాడుతూ పంచాయతి కార్మికుల సమస్యలు పరిష్కారం చేయకపోతే సెప్టెంబర్ 11వ తేదీ నుండి గ్రామంలో నిరసన కార్యక్రమాలు చేపడతారని, 16వ తేదీ నుండి నిరవధిక సమ్మెకు పూనుకుంటారని హెచ్చరించారు. తద్వారా గ్రామస్తులు అసౌకర్యానికి గురైతే దానికి పంచాయతి అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని తెలియజేశారు. ధర్నా అనంతరం పంచాయతీ కార్యదర్శి ఎండి ఎ. రహమాన్‌కి సమ్మె నోటీసు అందజేశారు. ఈ కార్యక్రమంలో మేడికొండూరు మండల కార్యదర్శి వై మోహన్, గ్రామపంచాయతి నాయకులు ఎన్ రత్తయ్య డి నాగరత్నం ఈ చార్లెస్ డి మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి ప్రత్యేక సంచికను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, డిప్యూటీ డిఇఒ వెంకటేశ్వరరావు, ప్రజాశక్తి జనరల్ మేనేజర్ జి.శివరామకృష్ణ తదితరులు

ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావును, డిప్యూటీ డిఇఒను సత్కరిస్తున్న ప్రజాశక్తి సిబ్బంది

మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం స్థానిక అరండల్‌పేటలోని గీతా రీజెన్సీలో ప్రజాశక్తి తెలుగు దినపత్రిక ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. గుంటూరు, పల్నాడు జిల్లాల్లోని పలు ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థల ఉపాధ్యాయులు, అధ్యాపకుల్ని ఎంపిక చేసి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు అందచేశారు. ఉపాధ్యాయులు, వారి కుటుంబ సభ్యులు, సహచర ఉపాధ్యాయుల సమక్షంలో ఉత్సాహపూరిత వాతావరణంలో కార్యక్రమం జరిగింది.పురస్కారం అందుకున్న ఉపాధ్యాయులను వారి కుటుంబ సభ్యులు, తోటి ఉపాధ్యాయులు సన్మానించి, అభినందనలు తెలిపారు.

హెచ్.శ్రీనివాస్ ను సన్మానిస్తున్న కెఎస్ లక్ష్మణరావు, డిప్యూటీ డిఇఒ

కేళం ఆదినారాయణ -మాచర్ల

ఎ.అనురాధ

బి.ఆదిలక్ష్మి , యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు

సి.శ్రీనివాసరావు

జి.వెంకటేశ్వరరావు

జె.ప్రమీలరాణి

కె.చెన్నకేశవరావు

కె.కృష్ణవీణ

కె.నిర్మలరూప

కె.రాజారెడ్డి

ఎం.ఏడుకొండలు

ఎం.శేషకుమారి

మృత్యుంజయరావు

దుర్గసూర్య సుందరిదేవి

పి.కోటిరత్న

పి.లూర్దు బాలశౌరిలు

పి.నాగయ్య

పి.సౌజన్య

పి.వెంకటేశ్వర్లు

ఎస్.శశికళ

సంషద్‌బేగం

ఎస్‌కె.నూర్‌జహాన్

ఎస్‌కె.బురాన్ అలీ

ఎస్‌కె.నాగుల్ షరీఫ్

ఉప్పల సౌన్య తనూజశ్రీ

వి.బాలకోటేశ్వరరావు

వి.యశోధర

యలమంద

జవహర్ రాణి

వై.రవిశేఖర్

పి.చంద్రశేఖరరావు

జి.శైలజాలక్ష్మి